అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :72 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 04 - నవంబర్- 2025

## తనను తీవ్రవాది అన్నారంటూ
# తేజస్వి యాదవ్‌పై ఒవైసీ ఫైర్

**గడ్డం, టోపీ ఉంటే తీవ్రవాదినవుతానా అని తీవ్రస్థాయిలో ధ్వజం**

**తేజస్వి మాట్లాడుతున్నది పాకిస్థాన్ భాష అని ఘాటు విమర్శ**



ఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న కొద్దీ, రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరుకుంటోంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తనను "ఎక్స్ ట్రీమిస్ట్ (అతివాది)" అని సంబోధించారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కిషన్‌గంజ్‌లో జరిగిన ఓ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తేజస్విపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఇంటర్వ్యూలో, ఒవైసీతో పొత్తు ఎందుకు పెట్టుకోలేదని తేజస్విని అడగ్గా.. "ఒవైసీ ఒక అతివాది, ఛాందసవాది... తీవ్రవాది" అని సమాధానమిచ్చారని అసదుద్దీన్ ఆరోపించారు. మిగతా..2లో

## వరాలు ప్రకటించడానికి ముందు
## వాటికి సమాధానం చెప్పండి

**మోదీ, అమిత్ షాలకు ప్రియాంక గాంధీ ప్రశ్న**



- ★సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రియాంక గాంధీ
- ★ప్రధానమంత్రి అనవసర విషయాలు మాట్లాడుతున్నారని విమర్శ
- ★ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాట్లాడటం లేదని ఆగ్రహం

## నైజీరియాపై సైనిక చర్యకు
# సిద్ధమవుతున్న అమెరికా

- దేశంలో క్రైస్తవుల హత్యలపై ట్రంప్ తీవ్ర ఆందోళన
- వైమానిక దాడులు లేదా బలగాలను పంపే యోచన
- మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తున్న దేశాల జాబితాలో నైజీరియా



ఢిల్లీ : నైజీరియాలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయంలో అమెరికా తీవ్రంగా స్పందించింది. ఆ దేశంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వైమానిక దాడులు లేదా నేరుగా అమెరికా బలగాలను పంపే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన కీలక సంకేతాలు ఇచ్చారు. ఆదివారం ఫ్లోరిడా నుంచి వాషింగ్టన్‌కు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తిరిగి వస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. నైజీరియాలో రికార్డు స్థాయిలో క్రైస్తవులను చంపుతున్నారని,

## పత్తి రైతులను తేమ పేరిట
# మోసం చేస్తున్నారు



- సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని కల్వకుంట్ల కవిత మండిపడ్డారు.
- వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు.

ఆదిలాబాద్, నవంబర్ 3: రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన
# అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు

- ❖కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు ముందుకు వచ్చింది అక్షయ పాత్ర ఫౌండేషన్.
- ❖ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం కలిశారు.



కొడంగల్, నవంబరు3 : కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు ముందుకు వచ్చింది అక్షయ పాత్ర ఫౌండేషన్. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని అక్షయ పాత్ర పౌండేషన్ ప్రతినిధులు మిగతా..2లో

## ఆ రూల్ బ్రేక్ చేస్తే
## ట్రిపుల్ పెనాల్టీ వేయండి'..

**రవాణాశాఖ అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం**



- ❖ ప్రమాదాలు జరగకుండా రవాణాశాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.
- ❖ రవాణాశాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి. అందరూ ఎఫెక్టివ్‌గా పని చేయాలి.

# కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగింది

చేవెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లోడుతో వెళుతున్న లారీ

ప్రమాదంలో స్వల్ప గాయాలతో తృటిలో తప్పించుకున్న కండక్టర్

బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా 72 మంది ప్రయాణికులు



# తెలంగాణ వాసులకు బిగ్ అలర్ట్.. మళ్లీ భారీ వర్షాలు!

తెలంగాణ వాసులకు మరో బిగ్ అలర్ట్ వచ్చింది. హైదరాబాద్ వాతావరణ శాఖ రాష్ట్రానికి మరోసారి వర్ష సూచనలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.




## 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల
# కోట్ల పెట్టుబడులు



- యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు.
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు
# తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు

**తెలంగాణ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ...**

**ప్రమాదాలు జరుగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.**

**చేవెళ్ల ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్ .**



హైదరాబాద్, నవంబరు3 : తెలంగాణ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ... ప్రమాదాలు జరుగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. ఇవాళ(సోమవారం) రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన చేవెళ్ల ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. చేవెళ్ల ఘటనలో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతున్నాయో అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వాహనాల స్పీడ్ లాక్ బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో రవాణా శాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా ఉండాలని ఆజ్ఞాపించారు. చేవెళ్ల, తదితర ఘటనలు జరిగినప్పుడు అధికారులు తనిఖీలు చేయడమే కాదని నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రవాణా శాఖపై ఉన్న గౌరవాన్ని ప్రజల్లో, ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. అధికారులు అందరూ జాగ్రత్తగా పని చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రవాణా శాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను అదుపు చేయొచ్చని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు వేధింపులు లేకుండా రవాణా శాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆదేశించారు. రవాణా శాఖలో కొత్తగా వచ్చిన ఉద్యోగులతో సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్లు కప్పుకొని తీసుకెళ్లాలని ఆదేశించారు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు.

## కృత్రిమ మేధస్సుతో
# అడవి ఏనుగుల సమస్య పరిష్కారం



కృత్రిమ మేధస్సు ద్వారా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కుంకీ ఏనుగుల నుంచి కృత్రిమ మేధస్సు వరకు.. ప్రజలు, వన్యప్రాణుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంలో ఏపీ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్.

మొదటి పేజి తరువాయి

## 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

అమరావతి, నవంబర్ 03: యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు

## నైజీరియాపై సైనిక చర్యకు సిద్ధమవుతున్న అమెరికా

దీనిని తాము ఎంతమాత్రం అనుమతించబోమని అన్నారు. సైనిక చర్యకు సిద్ధంగా ఉండాలని తన దళాలను ఆదేశించినట్లు వెల్లడించారు. "నా మదిలో చాలా ప్రణాళికలు ఉన్నాయి. వారు నైజీరియాలో క్రైస్తవులను రికార్డు సంఖ్యలో హత్య చేస్తున్నారు. అలా జరగడానికి మేము అంగీకరించం" అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన 'ప్రత్యేక ఆందోళన కలిగించే దేశాల' జాబితాలో నైజీరియాను చేర్చినట్లు ట్రంప్ గుర్తుచేశారు. మత స్వేచ్ఛను తీవ్రంగా ఉల్లంఘిస్తున్న దేశాలను ఈ జాబితాలో చేర్చుతారు. నైజీరియాతో పాటు చైనా, రష్యా, పాకిస్థాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు కూడా ఇందులో ఉన్నాయి. నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను రక్షించడంలో విఫలమైతే కఠిన చర్యలు తప్పవని గతంలోనే ఆయన హెచ్చరించారు. అమెరికా హెచ్చరికలపై నైజీరియా కూడా స్పందించింది. ఇస్లామిక్ ఉగ్రవాదులతో పోరాడటానికి అమెరికా సహాయాన్ని స్వాగతిస్తామని, అయితే తమ దేశ ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరింది. నైజీరియాలో క్రైస్తవులు, ముస్లింల మధ్య ఘర్షణలు 1950ల నుంచి కొనసాగుతున్నాయి. ముఖ్యంగా 2009 తర్వాత బోకో హరామ్, ఫులానీ పశువుల కాపరులు వంటి రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు క్రైస్తవ గ్రామాలను, చర్చిలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయి. నివేదికల ప్రకారం, ఈ హింసలో ఇప్పటివరకు 45,000 మందికి పైగా క్రైస్తవులు ప్రాణాలు కోల్పోగా, వేలాది చర్చిలు ధ్వంసమయ్యాయి.

## కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగింది

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై బస్సు కండక్టర్ కన్నీళ్లు పెట్టుకున్నారు. మీర్జాగూడ వద్దకు బస్సు రాగానే ఏం జరుగుతుందో క్షణంపాటు అర్థం కాలేదని, కన్నుమూసి తెరిచేలోపు ఘోరం జరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న కండక్టర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియాతో మాట్లాడుతూ, బస్సులో పోలీసులు, ఉద్యోగులు సహా మొత్తం 72 మంది ప్రయాణికులు ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి 163పై మీర్జాగూడ వద్ద ఈ రోజు ఉదయం తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ధాటికి బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దాని కింద కూరుకుపోయారు ఈ దుర్ఘటనలో వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్‌కు చెందిన బండప్ప, లక్ష్మీ దంపతులు మృతి చెందారు. దీంతో వారి కుమార్తెలు భవాని, శివలీల అనాథలయ్యారు. తల్లిదండ్రుల మరణంతో ఆ చిన్నారులు కన్నీరుమున్నీరుగా విలపిస్తుండటంతో అక్కడున్న వారి హృదయాలు బరువెక్కాయి.

## వరాలు ప్రకటించడానికి ముందు వాటికి సమాధానం చెప్పండి: మోదీ, అమిత్ షాలకు ప్రియాంక గాంధీ ప్రశ్న

ఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే కూటమి వరాలు ప్రకటిస్తోందని, గత ఇరవై ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను ఏఐసీసీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని విమర్శించారు. బీహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. దేశాన్ని, బీహార్‌ను అవమానించారని ప్రతిపక్ష నాయకులపై ప్రధాని ముద్ర వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేయాలని ఎద్దేవా చేశారు. అభివృద్ధి గురించి మాట్లాడకుండా దేశాన్ని, బీహార్‌ను అవమానిస్తున్నారని విమర్శలు చేయడమేమిటని అన్నారు. ఎన్నికలు ఉన్నాయనే కారణంతో వరాలు ప్రకటించడం కంటే ముందు ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీహార్ ప్రభుత్వాన్ని నితీశ్ కుమార్ నడపడం లేదని, ప్రధానమంత్రి, ఇతర వ్యక్తులు ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రిస్తున్నారని అన్నారు. ప్రజల ఓటు హక్కును లాక్కునేందుకు చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళుతోందని, వారికి ఉపాధి అవసరమని అన్నారు.

## లండన్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ.. పారిశ్రామిక దిగ్గజాలతో

అనంతరం లండన్‌లోని పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. సీఐఐ రౌండ్ టేబుల్ సమావేశానికి బ్రిటిష్ హెల్త్ టెక్ పరిశ్రమల అసోసియేషన్ ఎండీ పాల్ బెంటన్, ఏఐపాలసీ ల్యాబ్, ఫిడో టెక్,పీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫైన్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు హాజరుకానున్నారు. అలాగే ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుతో లండన్‌లోని భారత హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి భేటీ కానున్నారు. కాగా.. లండన్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రెండు అవార్డులను అందుకోనున్నారు. 4న ప్రతిష్ఠాత్మక సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐఓడీ) నుంచి భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్ వీసీ, ఎండీ హోదాలో భువనేశ్వరి స్వీకరించనున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు

ఇవాళ(సోమవారం) కలిశారు. నవంబరు 14వ తేదీన కొడంగల్‌లో నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సీఎంని ఆహ్వానించారు. మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది అక్షయ పాత్ర ఫౌండేషన్. గ్రీన్ ఫీల్డ్ కిచెన్‌లో వండిన భోజనాన్ని నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సరఫరా చేయనుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున చెల్లిస్తోంది ప్రభుత్వం. నాణ్యమైన భోజనం తయారు చేసి అందించేందుకు దాదాపు రూ.25లు ఖర్చు చేస్తోంది అక్షయ ఫౌండేషన్. తెలంగాణ ప్రభుత్వం చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును భరించనున్నారు అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజు ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల నుంచి ఈ పథకానికి అపూర్వ స్పందన వచ్చిందని.. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## పత్తి రైతులను తేమ పేరిట మోసం చేస్తున్నారు



వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# కృత్రిమ మేధస్సుతో అడవి ఏనుగుల సమస్య పరిష్కారం

మొదటి పేజి తరువాయి



అమరావతి, నవంబరు3 : కృత్రిమ మేధస్సు ద్వారా వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కుంకీ ఏనుగుల నుంచి కృత్రిమ మేధస్సు వరకు.. ప్రజలు, వన్యప్రాణుల కోసం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడంలో ఏపీ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ పెట్టారు. కుంకీల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు.. మానవ వన్యప్రాణుల మధ్య సంఘర్షణ నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారి చూపుతోందని పేర్కొన్నారు. ఏపీ సరిహద్దుల్లోని అటవీ పరిసర గ్రామాల్లో అడవి ఏనుగులు చొరబడి చేస్తున్న విధ్వంసాన్ని అరికట్టేందుకు, మానవ %-% వన్యప్రాణుల సంఘర్షణను నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త సాంకేతిక వ్యవస్థను ఆవిష్కరించిందని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్. చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన ఏఐ ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఏపీకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు వాటిని స్వల్పంగా భయపెడతాయని తెలిపారు. ఏనుగులను గుర్తించిన వెంటనే అటవీ శాఖ అధికారులకి హెచ్చరిక సంకేతాలు పంపుతాయని తెలిపారు. తద్వారా అటు మనుషులు, ఇటు వన్యప్రాణులకు రక్షణ వ్యవస్థలా ఉపయోగపడతాయని వివరించారు పవన్ కల్యాణ్. 120 మీటర్ల పరిధి నుంచి 60 మీటర్ల దూరం వరకు సున్నిత ప్రాంతాలను ఈ వ్యవస్థ నిరంతరం పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు. పంటల నష్టాన్ని నివారించడంతోపాటు మనుషులు %-% ఏనుగుల మధ్య సంఘర్షణను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల దార్శనిక నాయకత్వంలో ఒక స్థిరమైన లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# తనను తీవ్రవాది అన్నారంటూ తేజస్వి యాదవ్‌పై ఒవైసీ ఫైర్



మొదటి పేజి తరువాయి

"నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను తీవ్రవాదిగా చేసిందా? నేను నా మతాన్ని గర్వంగా పాటిస్తున్నందుకే నన్ను ఇలా అంటారా? మీ తండ్రి (లాలూ ప్రసాద్ యాదవ్)కి భయపడని వాడిని, లొంగని వాడిని చూసి మీకు ఇంత ద్వేషమా?" అని ఒవైసీ ప్రశ్నించారు. తేజస్వి యాదవ్ పాకిస్థాన్ భాష మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఒవైసీ ప్రసంగం, తేజస్వి వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను ఎంఐఎం పార్టీ 'ఎక్స్'లో పంచుకుంది. 2025 బీహార్ ఎన్నికల కోసం మహాఘట్‌బంధన్‌తో సీట్ల సర్దుబాటుకు ఎంఐఎం ప్రయత్నించింది. దాదాపు ఆరు స్థానాలు ఆశించినప్పటికీ, ఆర్జేడీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఒవైసీ, తేజస్విపై విమర్శల దాడి పెంచారు. రాష్ట్రంలోని 243 స్థానాల్లో 100 స్థానాల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, అవసరమైతే భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి 'థర్డ్ ఫ్రంట్' ఏర్పాటు చేస్తామని ఒవైసీ ప్రకటించారు. 2020 ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సీమాంచల్ ప్రాంతంలో 5 స్థానాలు గెలుచుకుంది. అయితే, గెలిచిన ఐదుగురిలో నలుగురు ఎమ్మెల్యేలు తర్వాత ఆర్జేడీలో చేరారు. బీహార్ జనాభాలో 17.7 శాతం ఉన్న ముస్లింలకు సరైన రాజకీయ నాయకత్వం లేదని, ఆ లోటును తాము భర్తీ చేస్తామని ఒవైసీ చెబుతున్నారు. ఆర్జేడీకి సాంప్రదాయంగా ఉన్న 'ముస్లిం-యాదవ్ (' ఓటు బ్యాంకును చీల్చడమే లక్ష్యంగా ఒవైసీ పావులు కదుపుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు ఎన్డీయే, మహాఘట్‌బంధన్ కూటములకు ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# తెలంగాణ వాసులకు బిగ్ అలర్ట్.. మళ్లీ భారీ వర్షాలు!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, నవంబర్ 3: ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా తెలంగాణలోని పలు జిల్లాలు చిగురుటాకులా వణికిపోయాయి. వరంగల్, హన్మకొండ జిల్లాలు నీట మునిగాయి. ఆ తుఫాన్ నుంచి జనాలు ఇప్పుడిప్పుడే మెల్లమెల్లగా కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ వాసులకు మరో బిగ్ అలర్ట్ వచ్చింది. హైదరాబాద్ వాతావరణ శాఖ రాష్ట్రానికి మరోసారి వర్ష సూచనలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం విదర్భ, ఆ పరిసర ప్రాంతంలో కొనసాగిన ఉపరితల ఆవర్తన ద్రోణి సోమవారం నాటికి బలహీనపడింది. ఈ కారణంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే ఇప్పటికే భాగ్యనగరంతో సహా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం సమయంలో హైదరాబాద్ లో అకస్మాత్తుగా వర్షం కురిసింది. దీంతో వాహనదారులు ట్రాఫిక్ లో ఇబ్బందులు పడ్డారు. మంగళ, బుధ వారాల్లో కూడా రాష్ట్రం లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే మరికొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు 30 నుంచి 40 కి.మీ. వేగం కలిగిన ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ కారణంగా పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా పంట పొలాలు నీట మునిగి.. రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇలాంటి నష్టం మరోసారి జరగకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని




అధికారులు సూచించారు. పంట పొలాల వద్ద కల్లాల్లో ధాన్యం ఉంటే వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప.. బయటకు, పొలాలకు వెళ్లొద్దని సూచిస్తున్నారు.

# 'ఆ రూల్ బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయండి'

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: : రవాణాశాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక జూమ్ సమావేశం నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలాంబర్తి, జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి.. ప్రమాదాలు జరగకుండా రవాణాశాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇవాళ జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగిందని అన్నారు. వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతున్నాయో చూడాలి.. దానిని బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలని ఆదేశించారు.

### ఎక్కడా రాజీ పడొద్దు: మంత్రి కొండా సురేఖ

రవాణాశాఖ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ సీరియస్‌గా, యాక్టీవ్‌గా ఉండాలి.. ఘటన జరిగినప్పుడు దాడులే కాదు.. నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలి.. రవాణాశాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి.



అందరూ ఎఫెక్టివ్‌గా పని చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రవాణాశాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయవచ్చు అని అన్నారు.

### పత్తి కొనుగోలు నిబంధనలు సడలించాలి.. కేంద్ర మంత్రికి తుమ్మల లేఖ

ప్రజలకు వేధింపులు లేకుండా రవాణాశాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలి.. రవాణా శాఖలో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలి. టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకొని తీసుకోవాలి.. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ధ్యానం తరలింపుకు ఉపయోగించే వాహనాలపై వేధింపులకు గురిచేయొద్దు అని సూచించారు.

### చేవెళ్ల బస్సు ప్రమాదం.. 19 మంది పోస్టుమార్టం పూర్తి.. స్వగ్రామాలకు మృతదేహాల తరలింపు

కమర్షియల్ వాహనాలు, ప్రయాణికులను తరలించే వాహనాలు, మైన్స్ మినరల్స్ తరలించే వాహనాల్లో నిబంధనలు పాటించని వాహనాల్లో భారీ పెనాల్టీ తో పాటు కఠినచర్యలు తీసుకోవాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు అందులో కార్గో సరుకులు తరలించిన కఠినంగా వ్యవహరించాలి. స్కూల్ బస్ ఫిట్నెస్, హైర్ బస్ ఫిట్నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు లారీలు వాటి ఫిట్నెస్ ఫర్మిట్‌లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి. దాని కన్నా ముందు ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేయాలని ఆదేశించారు.

# ఎక్కడా రాజీ పడొద్దు: మంత్రి కొండా సురేఖ

జగిత్యాల జిల్లాకు చెందిన ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలకు కూడా సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధర్మపురి ఆలయ మాస్టర్ ప్లాన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంటు డైరెక్టర్ హరీష్, డిపార్టుమెంటు ఉన్నతాధికారులు, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. వందలాది సంవత్సరాలు చరిత్ర ఉన్న ధర్మపురి ఆలయ అభివృద్ధి పనులు ఆగమశాస్త్రం, వేద పండితులు, స్థానికుల, భక్తులు మనోభావాలకు అనుగుణంగా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురిలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి స్వయంభు మూర్తి, ఋషులు, దేవతలు సంచరించిన పవిత్ర ప్రాంతం, ఈ అంశం దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. దాంతోపాటు, 2027 జూలైలో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### చేవెళ్ల విషాదానికి కారణమైన టిప్పర్‌పై చలాన్ల వివరాలు వెలుగులోకి..

ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని మంత్రి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్‌కు అవసరమైన స్థల సేకరణ వివరాలు మంత్రి, అధికారులను అడిగి సంపూర్ణంగా



తెలుసుకున్నారు. స్థల పురాణం ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం రూ.50 కోట్లతో చేపట్టే నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని చెప్పారు.

### ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తల నేతృత్వంలో సర్వే ప్రారంభం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తన సొంత నియోజకవర్గంలో కొలువై ఉన్న స్వామివారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్న మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇంత పని ఒత్తిడిలోనూ తమ టెంపుల్ కోసం ప్రత్యేకంగా టైం కేటాయించి.. అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ టెంపుల్ కోసం అయ్యే స్థల సేకరణకి సంబంధించిన అంశాల్లో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు. అందరి సహకారంతో గోదావరి పుష్కరాలు కూడా విజయవంతంగా చేస్తామని హామీనిస్తున్నట్టు వెల్లడించారు.

# చెర్లపటేల్ గూడలో ఘనంగా సదర్ సమ్మేళనం ఉత్సవాలు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** చెర్లపటేల్ గూడలో యాదవ సంఘంగా ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం చెర్లపటేల్ గూడలో ఆదివారం రాత్రి శ్రీమల్లికార్జున స్వామి యూత్ యాదవ సంఘంగా ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు క్యామ మల్లేష్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు ఉత్సవాలు గ్రామంలో అందరూ కలిసి ఐక్యమత్యంగా, సంతోషంగా జరుపుకునే పండగని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ యాదవ సంఘం అధ్యక్షుడు ఎలుగపల్లి శ్రీరామ్ యాదవ్, శ్రీ మల్లికార్జున స్వామి యూత్ యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల సంపత్ యాదవ్, ఉపాధ్యక్షుడు శివప్రసాద్ యాదవ్, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చూసొద్దాం పద రాముని బండ జాతర

## నేటి నుంచి జాతర ప్రారంభం







**అక్షర విజేత గజ్వేల్ :** ఆహ్లాదకరమైన వాతావరణంలో వెలిసిన శ్రీ సీతారాముల ఆలయం సుమారు 2 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయం రాముని బండ ఆలయం,ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు సిద్ధమైంది.కార్తీక మాసం సం దర్భంగా మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు,బండపై సీతారాములు వెలవడంతో బండమీది జాతర అంటూ పిలుచుకుంటారు. జగదేవపూర్, కొండపాక సిద్దిపేట ములుగు వర్గల్ చేర్యాల యాద్రాది జిల్లా రాజపేట తుర్కపల్లి మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయం ముందు ఉన్న గుండంలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే సర్వరోగాలు నయం అవుతాయని భక్తుల నమ్మకం. అలాగే మహిళలు దీపారాధన చేసి కోరిన కోరికలు తీర్చాలని స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. కార్తీక పౌర్ణమికి ఒక రోజు ముందే భక్తులు ఆలయం వద్దకు చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేసి సూర్యోదయానికి ముందే మేల్కొని గుండంలో స్నానాలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ. కొండపోచమ్మ ఆలయానికి రెండు కిలో మీటర్ల దూరంలోనే సీతారాముల ఆలయం ఉండడంతో అక్కడికి వచ్చే భక్తులు ఆ రోజు తప్పకుండా సీతారాముల వారిని దర్శించుకుంటారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అర్చకులు నర్సింహాచార్యులు తెలిపారు.మంగళవారం నుంచి గురువారం వరకు జాతర ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు.

# భారత మహిళ క్రికెట్ జట్టుకు తొలి వన్డే ప్రపంచ కప్ విజయం

## మాజీ ఎంపీ నామ అభినందనలు



**అక్షర విజేత ఖమ్మం:-** భారత మహిళ క్రికెట్ జట్టు వన్డే ప్రపంచ కప్ తొలి సారిగా గెలిచి భారత క్రీడా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత మహిళ క్రికెట్ జట్టుకు నామ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మహిళలు క్రీడా రంగంలో చూపుతున్న ప్రతిభ దేశానికి గర్వకారణమని, ఈ విజయం భారత మహిళా శక్తి స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ కప్ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిన మహిళా జట్టు ధైర్యంగా చివరి దాకా పోరాడారని కొనియాడారు. సెమీస్ లో ఆస్ట్రేలియా పైన రికార్డు రన్స్ ఛేదన చేసి వారిని ఓడించటంతో పాటు, ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికా పై జట్టులోని ప్రతీ ఒక్కరు సమిష్టిగా రాణించి ఘన విజయం సాధించినందుకు దేశ ప్రజలంతా గర్వపడుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అంతర్జాతీయ వేదికపై భారత్ జెండాను ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ, కోచ్, మేనేజ్‌మెంట్, సపోర్ట్ స్టాఫ్ అందరికీ కూడా ఆయన అభినందనలు తెలిపారు.

# 16న"మట్టిపువ్వు"పుస్తకావిష్కరణ




**అక్షర విజేత ఖమ్మం: -**ఈనెల 16న ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో"మట్టిపువ్వు"పుస్తకావిష్కరణ సభ జరుగుతుందని "ప్రజా సంస్కృతి"ద్వైమాసిక సాహిత్య పత్రిక ఎడిటర్ ఎన్.అరుణ తెలియజేసారు.ప్రముఖ రచయిత,కవి, సీనియర్ పాత్రికేయులు అయిన ఎన్.తిర్మల్ రచనల్లో14వ పుస్తకం గా విశిష్ట రచన,స్వీయ వచన సంపుటి "మట్టిపువ్వు"పుస్తకంగా రూపుదిద్దుకున్నదనితెలిపారు.164పేజీల పుస్తకంలో 30 అంశాలతో కూడి సమకాలీన సామాజిక వాస్తవికతకు,అంశాలకు అద్దం పట్టేది గా పుస్తకం ఉంటుందని ఆమె వెల్లడించారు.16న జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జరిగే పుస్తకావిష్కరణ సభకు ప్రముఖ కథా రచయిత సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహిస్తారని, ప్రఖ్యాత సాహితీవెత్త ప్రొ.జయదీర్ తిరుమల రావు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.సభలో ముఖ్య అతిథులు గా తెలంగాణా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, ప్రముఖ రచయిత జీవన్, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, సిపిఐ యంయల్,మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అవునూరి మధు, ఆత్మీయ అతిథులుగా సాహితీ స్రవంతి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కపిల్ రాంకుమార్, వికాస వేదిక జిల్లా కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్,ఆప్ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు, ప్రముఖ రచయిత సిహెచ్ ఆంజనేయులు,పుస్తక రచయిత ఎన్.తిర్మల్ తదితరులు ప్రసంగిస్తారని ఆమె తెలిపారు.పుస్తకావిష్కరణ కార్యక్రమం లో పలువురు రచయితలు, కవులు, కళాకారులు,శ్రేయోబిలాషులు, సాహిత్య అభిమానులు పాల్గొనిజయప్రదం చేయాలని కోరారు.

# చేవెళ్ల మండలం ఖానాపూర్ గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం







































## 22 మంది మృతి -ఎమ్మెల్యేను తరిమేసిన జనం..

## ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీ...

**అక్షర విజేత చేవెళ్ల :** ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 22 మంది మృతి చెందారు. మరి కొంత మంది పరిస్థితి విషమంగా ఉంది. ఆర్టీసీ బస్సులోని పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చేవెళ్ల ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు. కాగా, ఘటనా ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యేలను స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తరిమేసారు. ఈ ప్రమాదం చేవెళ్ల ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, కంకర లోడ్ తో ఉన్న టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో 22 మంది మృతి చెందారు. బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి.అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలికి కాసేపట్లో సీఎం రేవంత్ వెళ్లనున్నారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువ మంది తాండూరు ప్రాంతానికి చెందిన వారుగా తెలుస్తోంది.ఘటనా ప్రాంతానికి వెళ్లిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. బస్సు ప్రమాదం జరిగిన చాలా సమయం తరువాత ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకోవడంతో.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. అనేక సార్లు రోడ్డు విస్తరణ చేయాలని చెప్పిన నిరక్ష్యం చేశారని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. స్థాని కులు నిరసన తెలపడంతో ఘటన స్థలం నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లిపోయారు.కాగా.. సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. రంగారెడ్డి ప్రమాద తీవ్రతపై ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్న సీఎం కీలక సూచనలు చేసారు. సీఎం ఆదేశాలతో అన్ని విభాగాల అధికారులను అలర్ట్ చేసిన సీఎస్ సమాచారం సేకరిస్తున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆర్టీసీ ఎండీ,రవాణాకమిషనర్, ఫైర్ డీజీకి ఆదేశించారు. సచివాలయంలో కంట్రోల్‌రూమ్ నంబర్లు 99129 19545, 94408 54433 గా వెల్లడించారు.

# ప్రచురణార్థం నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.

8 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్.





**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ నెలలో పదవీ విరమణ పొందిన 8 మంది సిబ్బంది కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొన్నారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో సి.హెచ్.ఓ. గా పని చేస్తున్న బి. అన్నమ్మ, వైరా ఎంపిహెచ్ఈఓ గా పనిచేస్తున్న జే. జాన్సన్, కుక్ గా పని చేసిన వి. ఉమాదేవి, ప్లానింగ్ శాఖలోని ఎస్ఓ గోపాల్, జెడ్పీపి ఖమ్మంలో కార్యాలయ సబార్డినేట్ బుచ్చయ్య, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అభిమన్యుడు పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ**

పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించడం మన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్ఓ గోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఓ గా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వైరా ఎంపిహెచ్ఈఓ గా పదవీ విరమణ పొందుతున్న జే. జాన్సన్ మాట్లాడుతూ అధిక సమయం గిరిజన ప్రాంతాలలో, 13 సంవత్సరాల పాటు ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహించామని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ లు పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవానికి ఐపీఎస్ విజయ్ కుమార్ కు ఆహ్వానం



**అక్షర విజేత గజ్వేల్ :** జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ దేవాలయం 24 వ వార్షికోత్సవానికి రావాలని దేవాలయం ఈఓ రవి కుమార్ ఆలయం చైర్మన్ అనుగీత స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ రజిత రమేష్, సిద్దిపేట ఐపీఎస్ విజయ్ కుమార్ ను కోరారు. ఈమేరకు సోమవారం సిద్దిపేటలోని ఐపీఎస్ విజయ్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. నవంబర్ 10 నుంచి 12 వరకు జాతర జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం సిబ్బంది కనకయ్య తదితరులు ఉన్నారు.

# 13 గుంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవిన్యూ అధికారులు

ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు.








**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కందుకూరు డివిజన్ ఆర్డిఓ ఎన్.జగదీశ్వర్ రెడ్డి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు కందుకూరు మండలంలోని ఆకులమైలరం గ్రామ పరిధిలో గల మీర్ ఖాన్ పెట్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 331, పంజాగూడ సర్వేనెంబర్ 6 భూముల మధ్యగల మిగులు భూమిని పలు దఫాలుగా మండల సర్వేయర్, డిఐ లు సర్వేలు చేసి 13 గుంటల ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. అనంతరం కందుకూరు మండల రెవెన్యూ అధికారులను ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఆర్డిఓ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం రెవెన్యూ అధికారులు చుట్టుపక్కల భూ యజమానుల సమక్షంలో భారీ పోలీసుల బందోబస్తు మధ్య 13 గుంటల మిగులు భూమి హద్దులను నిర్ణయించి, కడీలను పాతించి, పెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ 13 గుంటల భూమి ప్రభుత్వానికి చెందినట్లుగా గుర్తించే బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ యాదగిరి మాట్లాడుతూ.... రైతులు, భూ యజమానులు అందరూ తమ పట్టా పాస్ పుస్తకాలలో ఎంత భూమి ఉంటే అంత భూమి వాళ్ళ పరిధిలోకి వస్తుందని, అదేవిధంగా మిగులు భూములను, ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డిఓ, కందుకూరు మండల ఎమ్మార్వో ఆదేశాల ప్రకారం తాము బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి.రాజు, హైదరాబాద్ గ్రీన్ పార్కసిటీ పోలీస్ స్టేషన్ సీఐ బొల్లం సత్యనారాయణ, ఎస్ఐ సైదులు, స్పెషల్ పోలీస్ ఫోర్స్, మండల సర్వేయర్ సాయికాంత్, జిపిఓ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ల లోభూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు దంపతులుప్రత్యేక పూజలు

స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేసిన భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ గౌడ్





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రెండవ సోమవారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, విజయ దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మీ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీప దానాలు చేశారు. నాగేంద్రుని వద్ద ఉసిరి ,మారేడు,మేడి ,తెల్లజిల్లేడు ,రావి చెట్ల వద్ద ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష



**అక్షర విజేత గజ్వేల్ :** మద్యం సేవించి వాహనం నడుపుతూ మర్కూక్ పోలీసులకు దొరికిన ఒక వ్యక్తికి గజ్వేల్ కోర్టు వారు రెండు రోజుల జైలు శిక్ష ఫైన్ విధించడం జరిగిది. మద్యం సేవించి దొరికిన వ్యక్తి వివరాలు గురుసింగ శేఖర్ తండ్రి లచ్చయ్య వయస్సు 25 సంవత్సరాలు కరీంనగర్ వాసి ఈ సందర్భంగా ఎస్సై దామోదర్ మాట్లాడుతూ మార్కూక్ మండల ప్రజలు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనం నడపరాదు. ఒకవేళ నడుపుతూ పోలీసులకు దొరికిన యెడల పదివేల జరిమానా జైలు శిక్ష విధించబడును అని అన్నారు.

# తంగెళ్ల అమృతమ్మ కి నివాళులు:శెట్టి



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్.. సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు అత్తగారైన తంగెళ్ల అమృతమ్మ వారి దశ దిన కర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, మాటేటి రవి, సి హెచ్ విప్లవ్ కుమార్ మరియు గాదె లక్ష్మీ నారాయణ తదితరులు.

# బీరంగూడ గుట్ట పైకోటి 35 లక్షల రూపాయల వ్యయంతో

అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం

భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





**అక్షర విజేత అమీన్ పూర్ :** ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు సోమవారం నాడుఅమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం లో సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు పాడి కౌశిక్ వెంటనే క్షమాపణ చెప్పాలి


ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జి.అరుణ్ కుమార్ యాదవ్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన కుమార్ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ వెంటనే క్షమాపణ చెప్పాలి... లేని పక్షంలో నిన్ను తెలంగాణ రాష్ట్రం లో నలుమూలలలో అడుగడుగాన అడ్డుకుంటామని ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జి.అరుణ్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్య, బిడ్డని అడ్డం పెట్టుకొని గెలిచినా నీవు నవీన్ యాదవ్ గురించి మాట్లాడే అర్హత లేదన్నాడు. ఒక సామాన్య యాదవ కుటుంబానికి చెందిన బిసి బిడ్డ కు అవకాశం వస్తే ఇదేనా ని నీచమైన రాజకీయం అన్నారు.

# రాజ్యాంగబద్ధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలి

తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆదేశాల మేరకు బత్తిని శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో గణపురంమండల తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామికి 42 % బీసీ రిజర్వేషన్ కల్పించాలని రాజ్యాంగబద్ధంగా ఈ బిల్లుని 9వ షెడ్యూల్లో చేర్చాలని అప్పుడే విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో సంపూర్ణ న్యాయం జరుగుతుందని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోకన్వీనర్ పోతర్ల మల్లికార్జున్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ పెంచల రవీందర్ పటేల్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, మండల కో కన్వీనర్ కందుకూరి బ్రహ్మచారి, మార్క కుమార్, బైర గాని తిరుపతి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి సైదుల్ భాష, వల్లాది రఘుపతి, గణపురం మండల డీఎస్పీ కన్వీనర్ కుర్రి స్వామినాదన్, మండల నాయకులు దూడపాక దుర్గయ్య పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే

తులేకలాన్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన కోడూరి రమేష్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల తులేకాలన్ (పేతుల్ల) గ్రామంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ చేతుల మీదుగా ఆదర్ల యాదమ్మ, సూర్వి పాండు, షామల లక్ష్మమ్మ కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినందున మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తులేకాలన్ గ్రామంలో మొదటి విడతలో భాగంగా 37 ఇందిరమ్మ ఇండ్లు మంజురయ్యాయి. అందులో భాగంగానే నిజమైన అర్హత కలిగిన పేద కుటుంబలైన మరో ముగ్గురికి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపించడం జరిగింది. గ్రామానికి మరో 100 నుండి 150 ఇండ్లు అవసరం ఉన్నాయని వాటిని కూడా అతి త్వరలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో విడతల వారీగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇప్పించేలా కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుంది అని ప్రతి సందర్భంలో గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండ్డగా నిలుస్తుంది అని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు గ్రామంలో అర్హత కలిగి ఉండి ప్రభుత్వ ఫలాలు అందని వారు ఇంకెవరైనా ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిస్కారం చేసే విదంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సత్తు శేషంక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.కృష్ణ, మహేందర్, పాండు, విజయ్, తేజ, శివ సిద్దు, సూరజిత్, శివ, రమేష్, పాండు, ప్రభాకర్, దయ్యాలా కుమార్, చింటూ రెడ్డి, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మసుకబారిన మహతి ఆడిటోరియం

11 నెలలుగా అందుబాటులోలేని మహతి ఆడిటోరియం.

కోట్లు పెట్టి కట్టిన భవనాన్ని కొనసాగించలేకపోతున్న అధికారులు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ.

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.



**అక్షర విజేత గజ్వేల్ :** గత ప్రభుత్వం హైద్రాబాద్ లోని లలితకళాతోరణం రవీంద్రభారతి మాదిరిగా గజ్వేల్ పట్టణంలో అత్యాధునిక కట్టడాలతో 2019 లో నిర్మించిన ఆడిటోరియం గత 11 నెలలుగా నిరుపయోగంగా చెత్తా చెదారంతో ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్న మహతి ఆడిటోరియాన్ని వెంటనే పున:ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి సోమవారం నాడు మహతి ఆడిటోరియం దగ్గర ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంసర్భంగా పొన్నాల కుమార్ ఏగొండ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం 2019 సంవత్సరంలో 19.47 కోట్ల రూపాయలతో 2 ఎకరాల విస్తీర్ణంలో 1100 మంది కూర్చునే విధంగా విశాలవంతమైన హల్,200 మంది కూర్చునే విధంగా మిని హల్ ను వివాహాలు ప్రభుత్వ కార్పోరేట్ ఈవెంట్లు సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటికీ అనుకూలంగా,నిర్మించబడిందన్నారు. ఈ మహతి ఆడిటోరియం ను లిజ్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ప్రతినెల 1,80,000 రూపాయల అదాయం కుడా వస్తుండేదన్నారు. గత 11 నెలలుగా ఆడిటోరియం అందుబాటులోలేకపోవడం వలన ప్రభుత్వ ఖాజానికి,ప్రజలకు తివ్రనష్టం జరుగుతున్నందున వెంటనే ప్రారంభించి ప్రజలకు ఆడిటోరియాన్ని అందుబాటులోకి తెవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ఈదమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట



అక్షర విజేత అమీన్ పూర్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్పూర్ గ్రామంలో పురాతన దేవాలయం ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఏర్పాటుచేసిన ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో అమీన్పూర్ గౌడ సంఘం, ఈదమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా విగ్ర ప్రతిష్ట కార్యక్రమం జరిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపాలిటీ చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున గౌడ సంఘ నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారని తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## జూబ్లీహిల్స్‌లో అవినీతి వర్సెస్ అభివృద్ధి పోరు

కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని బండి రమేష్ పిలుపు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభివృద్ధి మరియు అవినీతి మధ్య జరుగుతున్న పోరాటమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. సోమవారం మధురనగర్ డివిజన్‌లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణలో వేగంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ విద్యావంతుడు, సేవా భావం కలిగిన అభ్యర్థి అని, అలాంటి నాయకుడు జూబ్లీహిల్స్ అభివృద్ధికి అండగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ నేతృత్వం లో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్‌పుత్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, మోయినుద్దిన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు, జమీర్, జమీల, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## అఖీఖ " వేడుకలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**అక్షర విజేత కామేపల్లి :-** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన సయ్యద్ ఖాసిం -అస్మ దంపతుల కూతురు చి. సయ్యద్ యాస్మిన్ సిద్ధిక - చి.సయ్యద్ తన్వీర్ ల "అఖీఖ " వేడుక కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొనిచిరంజీవిలను ఆశీర్వదించారు. వేడుకలో పాల్గొన్నబంధువులుశ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తో జరిగిన ఇష్టా గోష్టి లో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్క పథకాన్ని ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా మంజూరు చేస్తున్నారని, మన ఖమ్మం జిల్లా కు చెందిన మంత్రివర్యులు ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, అందుకే తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా ఖమ్మం జిల్లాకు ఎలాంటి పథకాలు అయినా ముందుగా మనకే రావడం మన అందరి అదృష్టం అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో గెలిపించుకున్నట్లయితే ప్రభుత్వం నుండి ఇంకా మనకు అదనపు పథకాలు మంజూరయ్యే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ని ప్రచారం చేసి, ప్రజలను చైతన్యం చేయించాల్సిన అవసరం ఉందని, బడుగు బలహీన వర్గాల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని ఓటర్లకు వివరించాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు మంజూరు అవుతున్నాయని, గ్రామాలలో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ సౌకర్యం కలుగుతుందని, మహిళా సోదరీమణులకు ఆర్టీసీ బస్సులో ఫ్రీ సౌకర్యం అలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం చేయలేకపోయిందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్ బొడ్డు లక్ష్మీనారాయణ, రాయబరపు కవిరాజు, సయ్యద్ ఇమామ్, గోపి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రంకన్ డ్రైవ్

బెల్లం సత్యనారాయణ ట్రాఫిక్ సిఐ ఖమ్మం.




**అక్షర విజేత ఖమ్మం:-** సీపీ ఖమ్మం వారి ఉత్తర్వుల మేరకు ఏసీపీ ట్రాఫిక్ వారి పర్యవేక్షణ లో ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ, అర్ ఐ నాయిడు ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం వేరు వేరు ప్రదేశాలలో ( ముస్తఫానగర్, కాలవొడ్డు, ఖానాపురం) స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. శని, ఆదివారం కలిపి 61 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. అక్టోబర్ నెలలో మొత్తం 466 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. 128 రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ మోడీఫైడ్ సైలెన్సర్స్ మార్చడం జరిగింది. కావున ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు. బుల్లెట్ సైలెన్సర్ మార్చి నడపరాదు. మీ వాహనాలకి నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపరాదు.

## 19వడివిజన్లోవివిధకార్యక్రమాలను చేపట్టిన కార్పొరేటర్ చామకూరి





**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లో సైడ్ డ్రైనేజీ పక్కన మట్టి కుప్పలాగా ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో మట్టి కుప్పని శుభ్రం చేయించడం జరిగినది. డివిజన్ లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలుసుకొని కుక్కలు పట్టుకునే వాళ్ళని పిలిపించి కార్పొరేటర్ దగ్గరుండి డివిజన్ లో పలుచోట్ల కుక్కలను పట్టించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

కబ్జాదారులకు వృత్తాస్తుగా పనిచేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోండి.

తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం అధ్యక్షులు మచ్చ జంగయ్య ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి గ్రామపంచాయతీ శివారు నాగార్జునసాగర్ హైవే సమీపంలోని సర్వేనెంబర్ 191, 187 లలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు వెంచర్ యజమానిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య, ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డికి ఫిర్యాదు చేసారు. గతంలో రెవెన్యూ అధికారులకు చాలా సార్లు ఫిర్యాదు చేసిన మొక్కుబడిగా రెండు రోజులు సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు నాటించారు. ప్రభుత్వ అధికారులను కాదని వెంచర్ నిర్వాహకులు బోర్డుని అక్కడ నుంచి తీసివేయడంతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్థానిక రెవిన్యూ అధికారులు వెంచర్ యాజమాన్యంతో కుమ్మక్కై ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న ఏం మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ భూమిని కాపాడకుండా వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు నిర్మాణానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కబ్జాకు గురైన భూమి విలువ మార్కెట్ రేటు ఒక ఎకరం రూ.4 కోట్ల వరకు ఉంటుందని విలువైన భూమిని కాపాడడంలో విఫలమైన స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల మంచాల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## టిడిపి పాత్కాలిక అధ్యక్షుడిగా గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి




**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం వాసిరెడ్డి కళ్యాణమండపంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు తెలుగుదేశం మండల అధ్యక్షులుగా సేవలందించిన ప్రియతమ నాయకులు దోమందుల సామెల్ కొంత ఇరాము నిమిత్తం అమెరికా వెళుతున్న సందర్భంగా తాత్కాలికంగా మండల బాధ్యతలను తెలుగుదేశం సీనియర్ నాయకులు గూడూరు వెంకటేశ్వర్ రెడ్డికి అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల ఆమోదంతో బాధ్యతలను అప్పగించారు. ఈనెల నాలుగో తారీఖున అమెరికా వెళుతున్న సామేలు సందేశమిస్తూ తిరిగి వచ్చేవరకు తెలుగుదేశం కుటుంబ సభ్యులు సఖ్యతతో పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ ఆదేశాలనుసారంగా నడుచుకుంటూ ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని ఆకాంక్షించారు. తాను ఎక్కడున్నా పార్టీ కార్యకర్తలను మరవనని వారికి నా అండదండలు ఎల్లవేళలా ఉంటాయని వారికి అభయమించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు క్షేమంగా అమెరికా ప్రయాణం శుభప్రదంగా కొనసాగాలని సామెల్ ను శాలువతో సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం మండల బాధ్యతలు చేపట్టిన గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి నీ కూడా కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జవాజీ భాస్కరరావు,తెలుగుదేశం జిల్లా పార్టీ మహిళా నాయకురాలు వాసిరెడ్డి శివకుమారి,మాజీ సర్పంచ్ గోసు రామారావు, భాస్కర్ రెడ్డి,చాట్ల బాబురావు, కొర్లపాటి శ్రీనివాసరావు, వేముల వెంకటేశ్వరరావు, రాజా, దేవరకొండ మోహన్ రావు, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి,నాని, కోగంటి సత్యనారాయణ, గంగవరపు కృష్ణారావు,ఎస్.కె లాలు,వరికూటి రవి,వరకుటి శ్రీనివాసరావు,కోగంటి నాగేశ్వరరావు,వేముల శ్రీనివాసరావు,బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,రాజా, నందియా,తదితరులు పాల్గొన్నారు

## అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్టు




**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ :** నారాయణపేట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, 12.4 కిలోల గంజాయి, రూ.10,000 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 2 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ పత్రిక సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కున్సి గ్రామ శివారులో ఎస్ఐ నవీద్, కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించగా, వారి వద్ద సంచిలో గంజాయిని అక్రమంగా నారాయణపేట జిల్లాకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందని అట్టి వారిని విచారంగా కొంత సమాచారం మేరకు వెంటనే పోలీసు బృందం కృష్ణ రైల్వే స్టేషన్ వద్ద మరో ఐదుగురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని అట్టి విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్ మరియు కర్ణాటక రాష్ట్రంలోని యాదగిర్ జిల్లాల నుండి గంజాయిని రవాణా చేసి తెలంగాణ రాష్ట్రంలో చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారు తదుపరి విచారణలో, నిందితులంతా గత రెండు సంవత్సరాలుగా అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తేలిందనీ నిందితుల్లో ఒకరైన సుఫియాన్ షాకు నారాయణపేటలో గతంలో నమోదైన కేసులో ప్రమేయం ఉన్నట్లు తెలిసిందని అట్టి నిందితులను విచారించగా వారి వద్ద నుండి 12.4 కిలోల గంజాయి, 2 మోటార్‌సైకిళ్లు, 10,000 వేల రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అట్టి నిందితులందరినీ న్యాయస్థానం ముందు హాజరుచేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్పీ వినీత్ తెలిపారు.

## గిరిజన తండాలో సొంత నిధులతో బోరు వేయించి నీటి సమస్యను పరిష్కరించిన అపర భగీరథుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని సీతారాం తండాలో మంచినీటి సమస్య ఉందని, మా సమస్యను పరిష్కరించగలరని శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు ,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే గిరిజన తండా వాసుల కోరిక మేరకు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి బోరు వేయించి నూతన బోరు మోటర్ ను గిరిజన వాసుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి కుమ్మరి శంకర్,చరివిరాల అశోక్ కుమార్,బాలేష్,సుమన్ గారి రవీందర్ గౌడ్,సీతారాం తాండ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయక్,శ్రీనివాస్,చందర్, విజయ్,మహేందర్,అశోక్, మాలోత్ రాజు,మాజీ ఉపసర్పంచ్ కోలియా,ధంజా శ్రీను, కోలా పాండు, బదిలీ,అనిత,హెూలీ,లక్ష్మి,శాంత, సక్కుబాయి, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి ఆర్మీ భూమి కబ్జాపై బీజేపీ నేత ఆకుల సతీశ్ ఫిర్యాదు



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ గండిమైసమ్మ మండలం కొంపల్లి పరిధిలో ఆర్మీకి చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించిన ఘటనపై బీజేపీ నేత ఆకుల సతీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజావాణి కార్యాలయంలో డీసీ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ "కొంపల్లి పరిధిలో తుర్కపల్లి గ్రామం సర్వే నంబర్ 78లో ఉన్న 3.6 ఎకరాల ఆర్మీ ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారు. మొత్తం 776 ఎకరాల ఆర్మీ భూమి కబ్జాదారుల ముప్పులో ఉంది. ప్రభుత్వం తక్షణమే సర్వే నిర్వహించి, భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల రక్షణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు

## చేవెళ్ళ రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పొట్టి రాములు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి మాజీ కౌన్సిలర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు - కంకర టిప్పర్ ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదం ఎంతో విషాదకరమని ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి మాజీ కౌన్సిలర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు అన్నారు. ఈ దుర్ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడాలని అని డిమాండ్ వ్యక్తం చేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలిని వైద్యులకు సూచించారు. క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని అన్నారు.

## నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్.

కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి

ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్.






**అక్షర విజేత ఖమ్మం:-** నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూలి లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాన్ని సమర్ధ వంతంగా అమలు చేయడంలో విఫలమైన పాలక ప్రభుత్వాలు

### ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్

### పాలడుగు శ్రీనివాస్ పిహెచ్ డి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు

**అక్షర విజేత అమీన్ పూర్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12సంవత్సరాలు గడుస్తున్నా, విద్యా రంగంలో అధిక నిధులు కేటాయిస్తామన్నా ఈ పాలకుల వాగ్దానలు నేటికీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు.ప్రతీ విద్యాసంవత్సరం రాష్ట బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయించిన నిధులను ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని ఓట్ల సమయంలో హామీలు గుప్పించారు. కాని ఇప్పుడు అధికారంలోకి రాగానే ఈ రాష్ట విద్యార్థుల ప్రయోజనాలు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అని శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - లక్షలాది మంది విద్యార్థులు విద్యాభారం మోయలేక మధ్యలోనే ఉన్నత చదువులకు దూరమౌతున్నారని ఒక వైపు- ప్రైవేట్ కళాశాలాలు విద్యార్థులపై ఫీజు వత్తిడి పెంచుతున్న- పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని- ?ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయక పోతే పై చదువులకు వెళ్లకుండా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారాని తమ పిల్లల భవిష్యత్ కోసం అప్పులు తెచ్చి మరీ సర్టిఫికెట్స్ తీసుకెళుతున్నామని వాపోతున్నారు.- ?కొంత మంది విద్యార్థులు ఎంటెక్ లో పీజీ లో సీటు వచ్చిన జాయిన్ అయ్యే పరిసితి లేదుఅని రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని ప్రైవేట్ కళాశాలల యాజ్యమాన్యంలు తెగేసి చెపుతున్నారు- ?రోజు వారీగా ఎంతో మంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు కోసం హయ్యర్ ఎడ్యుకేషన్ కు ఉస్మానియా యూనివర్సిటీ కి వెళ్లి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వమని కోర్ట్ ఆర్డర్ ప్రకారం ఆయా విద్యాశాఖ అధికారాల నుండి లెటర్ లు తీసుకొని వెళ్లిన కాలేజ్ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. ప్రత్యేక రాష్ట్రం రావడానికి కారణమైన ప్రభుత్వ విశ్వ విద్యాలయలోని మహిళా యూనివర్సిటీ నిజం,ఉస్మానియా లాంటి విశ్వవిద్యాలయల విద్యార్థులకే ఇలాంటి దుస్థితి ఉంది అంటే తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయిన్ది అని, విద్యార్థి సంఘాలు కూడా విద్యా సమస్య లపై పోరాటం చేయడంలో అధిక మొత్తంలో విఫలం అయ్యాయని అని పేర్కొన్నారు నాడు పాలకులు కేవలం హంగు ఆర్భాటాలతో రంగు రంగుల భవనాలు కట్టి పెద్దపెద్ద ప్రాజెక్ట్ లు కట్టి ఇదే అభివృద్ధి అని చెప్పుకుంటూ, గ్రాఫిక్స్ లో సంక్షేమం చూపిస్తూ, అప్పుల తెలంగాణ చేశారు అనికుటుంబఆర్థికంగా అభివృద్ధి తప్ప ప్రజలు ఏమి బాగుపడలేదని ఈ నియంత పాలనను యావత్ ప్రజలు విద్యార్థి, నిరుద్యోగులు తిరుగుబాటు చేసినారు. గత ప్రభుత్వం అసలు ఈ ప్రాంత ప్రజల, విద్యార్థుల భవిష్యత్తు చదువులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసి ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు అమలు చేయడం లో పూర్తిగా విఫలమైంది కాబట్టి కొత్త ప్రభుత్వంను ఎన్నుకొన్నారనిఅయినా గత ప్రభుత్వం మాదిరిగానే రెండు సంవత్సరాల నుండి నేటి పాలకులు కూడా విద్యారంగం పై దూరదృష్టి చూపుతున్నారు. ఇలానే నిర్లక్ష్యం చేస్తే ప్రజా పాలనపై కూడా విద్యార్థులు నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం అయ్యే పరిస్థితి ఉత్పన్నం అయ్యే వరకు చూస్తే చైతన్యం గలయావత్ తెలంగాణ విద్యార్థులు గత ప్రభుత్వం అయిన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ం విద్యార్థుల పట్ల చేసిన న్యాయం ఏమిటో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉన్నదని -పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి అక్రమాలు జరగకుండా ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం అమలు కోసం ఒక సమీక్ష కమిటీ ఏర్పాటు చేయాలి.సరియైన వసతులు సదుపాయాలు లేని ప్రైవేట్ కళాశాలలను తనిఖీలు చేసి ఆయా గుర్తింపు పొందిన యూనివర్సిటీ లఅధికారులకు అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా తనిఖీలు చేపట్టాలి,ఆయా అన్ని యూనివర్సిటీ లు కూడా హయ్యర్ ఎడ్యుకేషన్ పరిధిలో ఉండేలా



ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఫీజు రీయంబర్స్ మెంట్ మీద మంత్రి మండలి సమీక్ష చేయాలి విద్య వ్యస్థను మీ రాజకీయాలకు బలి చేయకుండా ఈ రాష్ట . విద్యార్థుల స్వప్నాలను బంగారు బాటలు వేసి మాటలతో కాక, చేతలతో విద్యకు సరిపడా నిధుల విడుదల చెయ్యాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు

# సిమ్మింగ్ పూల్ లో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి





**అక్షర విజేత అమీన్ పూర్ :** స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టడానికి వెళ్లి ఇద్దరూ పిల్లలు మృతి చెందిన సంఘటన అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది అమీన్పూర్ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం 2-11-2025న సాయంత్రం 05:00 గంటల సమయంలో అమీన్పూర్ పరిధిలోని అర్బన్ రైస్ స్ప్రింగ్ ఈస్ ఇన్ ద ఏయిర్, లో నివాసం ఉండే శరగడం షణ్ముఖ కుమార్ కుమార్తె ప్రజ్ఞ (9), విజయ్ రెడ్డి కుమార్తె ఆద్విక రెడ్డి(8) లు అదే కమ్యూనిటీలో ఉండే స్విమ్మింగ్ పూల్ లోకి ఈతకొట్టడానికి వెళ్ళి, నీట మునిగి కోన ఊపిరి తో ఉండగా వారిలో ఒకరిని లోటస్ హాస్పిటల్,మియాపూర్ కి చికిత్స కోసం తరలించగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ప్రజ్ఞ రాత్రి 11:03 గంటలకి చనిపోయింది. అద్వికరెడ్డిని హొలిస్టిక్ హాస్పిటల్, కొండాపూర్ కి తరలించగా చికిత్స పొందుతూ తేదీ: 03/11/2025 నాడు తెల్లవారు జామున 02:00 గంటలకి చనిపోయింది. అర్బన్ రైజ్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ వారు ఎటువంటి ముందస్తు జాగ్రతలు తీసుకోపోవడం అజాగ్రత్త నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇద్దరు పిల్లలు నీట మునిగి చనిపోయినట్టు తల్లిదండ్రులు ఇవ్వడంతో సిఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో డేర్ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్






**అక్షర విజేత ఖమ్మం:-** మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కదారి ఉష బ్లాక్ ఫ్లవర్ స్పోర్ట్స్ మీట్ దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, షటిల్ మరియు రన్నింగ్ ఆటలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ మెడల్స్ షీల్డ్స్ అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమమునకు తమ యొక్క సహాయ సహకారాలు అందించినందుకు గాను దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డా. దరిపల్లి కిరణ్ కి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిరంజీవి కి మరియు కళాశాల యాజమాన్యానికి మై భారత్ ఖమ్మం వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ అధికారులను ఆదేశించారు. జాతియ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజారోగ్య సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తన కార్యాలయ చాంబర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యంగా సీజనల్ వ్యాధుల్లో భాగంగా డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నది, టీబి ముక్తభారత్ లో భాగంగా టీబీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు, పరీక్షలు,చికిత్స, టీబి నిర్ధారణ పరీక్షలకై, శాంపుల్స్ సేకరణ ప్రధానమైందని, అదేవిధంగా టీబీ వ్యాధిగ్రస్తులకు, చికిత్స కూడా అత్యవసరమన్నారు. అర్హులైన చిన్నపిల్లలు, లబ్ధిదారులందరికీ వ్యాధి నిరోధక టీకాలు పూర్తిస్థాయిలో అందజేయాలని, ఎవరైనా ఎక్కడైనా డ్రాప్ అవుట్ ఉంటే వారిని వెంటనే గుర్తించి టీకాలు అందజేయాలన్నారు. మదర్ ఇన్ మదర్ అవుట్ వారిని ఫోన్ సమాచారం ద్వారా అక్కడివారికి తెలియజేసి లేదా ఫోన్ ద్వారా తెలుసుకొని వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల కోసం నూతన భవనాల నిర్మాణానికై అనువైన స్థలాన్ని కేటాయించేలా స్థానిక గ్రామాభివృద్ధి కమిటీలు లేదా రెవిన్యూ అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. నిర్మాణం పూర్తి అయిన పల్లె దావకానాలను ప్రారంభించడానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. మార్పు సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన కేంద్రాల్లో



సమయపాలన పాటిస్తూ ప్రసవాల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల సేవలు అందించాలని సూచించారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పాఠశాలలను సందర్శించే ఆర్ బి ఎస్ కె టీం లను డిప్యూటీ డిఎంహెచ్వోలు వారి హాజరును, క్షేత్రస్థాయిలో వారిని పర్యవేక్షించాలని తెలియజేశారు. అదేవిధంగా వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ రమేష్, డాక్టర్ సమతా,డాక్టర్ అశ్విని, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ తుకారం రాథోడ్, డాక్టర్ రాజు, డాక్టర్ అశోక్, డాక్టర్ శ్రావ్య, ఫార్మసి అధికారి నారాయణ, డిపిఓ విశాల, డి హెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు రిపోర్టింగ్ అధికారులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో శ్రీ మర్కట శివలింగ ప్రతిష్ఠ మహోత్సవంలో శంభీపూర్ క్రిష్ణ

**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ బొడ్డురాయి వద్ద ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ మర్కట శివలింగ ప్రతిస్థాపన మహోత్సవం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "శ్రీ మర్కట శివలింగ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో పుణ్యకార్యమని, ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రజలు పాల్గొనడం ఆనందదాయకం" అని పేర్కొన్నారు.తరువాత ఆయన బౌరంపేట్‌లోని కీర్తి హోమ్స్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.స్థానిక ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని రేకెత్తించిన ఈ కార్యక్రమాలు భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమాల్లో తాజా మరియు మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నరు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి జైలు

### 21మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జాన్ ఇద్దరికి జైలు 21 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 23 మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జాన్ ముందర హాజరుపరచగా ఎల్లమ్మ గుట్టకు చెందిన బండి శ్రీకాంత్, వడ్డెర కాలనీకి చెందిన అల్లపు రమేష్ లకు రెండు రోజుల జైలు శిక్షవిధించారని తెలిపారు.

# పోలీస్ ప్రజావాణికి 27 ఫిర్యాదులు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 27ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్లో ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సేవకుడు




**అక్షరవిజేత కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామ వాస్తవ్యులు గాలి వీరేష్ వరలక్ష్మి దంపతుల కుమారుడి పెళ్లి వేడుకలు పాల్గొన్న మేకల నాగన్న యాదవ్ రాజోలు గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన తన వంతు పాత్ర పోషిస్తూ పలు కార్యక్రమాలను ముందుకు దూసుకు వెళ్తున్న రాజోలు గ్రామ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులు వారి కష్ట సుఖాలలో తన వంతు సాయం అందిస్తానని అన్ని విధాల వారు రాజోలుని అభివృద్ధి చేస్తానని తన సొంత డబ్బులతో పలు గ్రామ అభివృద్ధికై కృషి చేశానని ఇంకెన్నో మంచి మంచి పనులు చేయాలని మేకల నాగన్న యాదవ్ అన్నారు.గాలి శివ కుమార్ రాణి నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సేవకుడు ప్రజల నాయకుడు మేకల నాగన్న యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని వారిని ఆశీర్వదించి దీవించారు.ఈ కార్యక్రమంలో పడాల మల్లయ్య బొడ్డు భాస్కర్ బొడ్డు జానీ వెంకటేష్ సతీష్ గోపి రామ్మూర్తి చెవుల వెంకన్న తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.


# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలందరికీ పట్టాను ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం నగర కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. నగరంలోఇందిరమ్మ కమిటీలో వేసి ఇంటి నిర్మాణం చేపట్టే విషయంలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని, వీటి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నిరుపేదలు ఎవరైతే ఉన్నారో వారికి కాకుండా కౌన్సిలర్లకు,బినామీలుగా ఉన్న వాళ్లకు వారి చేతి కింద ఉన్నటువంటి వాళ్లకు తప్ప నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందట్లేదని అన్నారు. వీటి పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. లేదంటే రేపు రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని సిపిఎం నగర కార్యదర్శి బెజ్గం సుజాత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు భీమశంకర్, యశోద,పంచ పూల, రజియా, సురేఖ, సారిక,సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల ప్రచార జోరు పెంచిన బీఆర్ఎస్










**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో గులాబీ పార్టీ దూసుకు పోతుందని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. పోలింగ్ సమయం దగ్గపావుతున్న దందర్భంగా డివిజన్ లో పాదయాత్ర చేపట్టి ఇంటింటికి ప్రచారం చేసినట్లు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎర్రగడ్డ డివిజన్లోని నేతాజీ నగర్, శంకర్ లాల్ నగర్, సుల్తాన్ నగర్ లో బూతు నంబర్స్ 401,402,403,404,405,406, 407, లో స్థానిక నాయకులు, కార్యకర్తలుతో కలిసి పాదయాత్ర నిరావహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ ఇంచార్జ్ కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్, పోచయ్య, మట్టి శీను, సీనియర్ నాయకులు తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు..

# సెంటర్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని చేయాలని ధర్నా, నిరసన కార్యక్రమం

వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని యువకుల డిమాండ్

యువకులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలని యువకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. బిచ్కుంద మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో ధర్నా, నిరసన కార్యక్రమం పెద్ద మొత్తంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక రెండు సంవత్సరాలు నుంచి సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించిన ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పూర్తిగా గుంతలమయం అయిందని, వర్షం పడితే బురద నీటితో నిండి ఉంటుందని పేర్కొన్నారు. దీనికి తోడు రోడ్డుపై దుమ్ము ధూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా రాస్తారోకో చేసినప్పుడే రోడ్డు పనులు గుర్తుకొస్తున్నాయని తర్వాత పనులు గాలికే వదిలేస్తున్నారని తెలిపారు. నిరసన తెలియజేసేటప్పుడు పోలీసులు జోక్యం చేసుకొని నిరసన విరమించాలని యువకులకు తెలియజేసిన వారు వినకపోవడంతో పోలీసులకు యువకులకు మధ్య చిన్న వాగ్వివాదం చోటు చేసుకుంది. అయినా యువకులు నిరసన విరమించుకోనేది లేదని ఎమ్మెల్యే వచ్చి సమాధానం చెబితేనే విరమించుకుంటామని తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సోయ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోయ కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోని సోయా పంటలు అమ్మాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.5328 ఉందని తెలిపారు. రైతులు దళారుల రమ్మీ మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలలోనే సోయ పండును విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, సొసైటీ చైర్మన్ బాలాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, పిసిసి డెలికేట్ విట్టల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాహెల్ సెట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఈటెల రాజేందర్





**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల్ దండుపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. వారితో పాటు సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ వర్గల్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆ అమ్మవారు ప్రజలందరినీ చక్కగా చూడాలని నల్లపోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహాలను ప్రతిష్టించుకొని పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి గ్రామంలో బొడ్రాయిని కూడా సీతాలమ్మ తల్లి అని పూజిస్తాం అని చెప్పారు.భారత సాంప్రదాయం చాలా గొప్పదిని స్త్రీలను గౌరవించడం మాత్రమే కాదు వారే దేవతలుగా పూజించుకుంటాం అన్నారు. మైసమ్మ ముత్యాలమ్మ సీతలమ్మ అందరూ తల్లులే మనల్ని కాపాడుతారాని చెప్పారు.భుమిని కూడా భూతల్లిగా పూజిస్తాము.అమ్మవారి అనుగ్రహం మనందరి మీదా ఉండాలని కోరుకుంటున్నారాని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎల్కంటి సురేష్, నాయకులు శ్రీకాంత్, శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు జంగం యాదగిరి, వేలూరి జగన్ బబ్బురి రవీందర్ గౌడ్ చింతల ఆంజనేయులు బూత్ అధ్యక్షుడు రాజు కృష్ణ క్యారా శ్రీనివాస్ దండుపల్లి గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుండ్లగుట్ట భీమన్న జాతర.....





**అక్షర విజేత మామడ:** మండలం లోని పొన్కల్ గ్రామ గుండ్లగుట్ట భీమన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి జలాలతో భీమన్న దేవుని గజాలను శుద్ధిచేసి ఆలయంలో ప్రతిష్టించారు. బండారు బసంతం నిర్వహించారు.చుట్టుప్రక్క గ్రామాలైన పోతారం,అనంతపేట, బండల్ ఖానాపూర్ ,నల్దుర్తి,కమల్ కోట,ఇతర గ్రామాల నుండి కూడా అధిక సంఖ్య లో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆదివాసి నాయక్ పోడ్ కులస్తులు,గ్రామాభివృద్ధికమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

# యువత మేల్కొనాలి. . . రాజకీయ నాయకుల మాటలు నమ్మకండి











మా స్వార్థం కోసం యువత జీవితాలతో ఆడుకోవడం సరైనది కాదు..

యు వి హెూటల్ మేనేజ్మెంట్ సౌత్ క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అక్షర విజేత నిజామాబాద్ సిటీ :** ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత తమ చదువు వైపు తమ భవిష్యత్తుపై వైపు దృష్టి పెట్టాలని,ముఖ్యంగా నేటి సమాజంలో రాజకీయ పార్టీల నాయకుల వ్యాఖ్యలు మాటలు విని మోసపోవద్దని ఆయన అన్నారు. తమ స్వార్థం కోసం రాజకీయాల్లో రాణించాలనే ఉద్దేశంతో తాము మాత్రం ఎమ్మెల్యేలు మంత్రులు,ఎంపీలు, తాము మాత్రం ఇతర రాజకీయ పదవుల్లో ఉంటామని యువత మాత్రం కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ నాయకులకు గుర్తుకు వచ్చి వారిని పావులుగా వాడుకుంటామని ఆయన అన్నారు. మన స్వార్థం కోసం యువతను రెచ్చగొట్టి రోడ్లపై రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి కేసులు కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సరైన పద్ధతినా అని ఒక్కసారి రాజకీయ నాయకులు ఆలోచించాలని ఆయన అన్నారు. యువి హెూటల్ రాజకీయ నాయకులు మేనేజ్మెంట్ నిర్వాహకులు సృజన్ కుమార్ మంచి ఆలోచన చేశారని గ్రామీణ గ్రామీణస్థాయి యువతకు హెూటల్ మేనేజ్మెంట్ ద్వారా విదేశాల్లో మంచి అవకాశాలు దక్కించుకోవచ్చు అని గ్రామిన స్థాయి యువతకు హెూటల్ మేనేజ్మెంట్ ద్వారా విదేశాల్లో మంచి అవకాశాలు దక్కించుకోవచ్చు అనే ఆలోచనతో ఈ హెూటల్ మేనేజ్మెంట్ను స్థాపించడం అభినందనీయమని అన్నారు. దయచేసి నేటి యువత చెడు మార్గాన పోకుండా డ్రగ్స్, గంజాయి, మద్యానికి దూరంగా ఉండి రాజకీయ నాయకుల మాటలు వినకుండా తమ చదువు మీద దృష్టి పెట్టి ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం

**అక్షర విజేత ఎర్రుపాలెం :** మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు ఎర్రుపాలెం మండలం ప్రత్యేక అధికారి అయిన ఎస్ విజయ్ చంద్ర, మండల వ్యవసాయ అధికారి సాయి శివ ,తాసిల్దార్ మన్నే ఉషా శారద, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగిరెడ్డి అదేవిధంగా మండల నాయకులు సమక్షంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రైతులు తేమ శాతం 17% లోపు ఉండాలని ఇతర నాణ్యత ప్రమాణాలను (ఎఫ్ ఏ క్యూ )పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందగలరని రైతులకు ఆయన సూచించారు. ఇందులోఏ గ్రేడ్ ( సన్న రకం) ధాన్యానికి రూ. 2,389, దొడ్డ రకం కు రూ.2369 మద్దతు ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వం రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. మండల పరిధిలోని ఎర్రుపాలెంపాలెం గ్రామంలో కిసాన్ కాపాస్ యాపై అవగాహన కలిగించి సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర స్వర్ణ విజయ్ చంద్ర రైతులకు ఈ సీజన్ నుంచి పత్తిని సిసిఐ కేంద్రాల్లో అమ్మాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ అని మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలని ఈ యాప్ లో రైతు యొక్క మొబైల్ నంబర్తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకొని జిన్నింగు మిల్లులకు నిర్దేశించిన తేదీకి పత్తిని తీసుకొని వెళ్లి విక్రయించుకోవచ్చని తెలిపారు. పత్తి పంట వేసుకున్న రైతులందరూ మీ మీ సంబంధిత ఏ ఈ ఓలు దగ్గరకెళ్ళి పంట నమోదు వెబ్సైట్లు మీయొక్క మొబైల్ నెంబరు సరిగ్గా ఉందో లేదో సరి చేసుకోవాలని అట్ల కానీ ఎడల మొబైల్ నెంబర్ సరిగా లేకపోతే పత్తి సీసీఎల్ అమ్ముకోవడం వీలుపడదని ఇట్టి విషయాన్ని అందరూ గమనించి మీ మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరకు వెళ్లి మొబైల్ నెంబరు సరిచేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండల బాలకృష్ణ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మూల్పూర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, సహకార సంఘం సీఈఓ శివారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుడేటి



బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్ ,షేక్ శభాష్, సోరంశెట్టి రాజేష్, భాష, పంబి సాంబశివరావు, మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు,బుర్ర వెంకటనారాయణ,దేవరకొండ శీను,సహకార సిబ్బంది రామారావు,సైదా ,గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఎస్ఎల్బీసీ టన్నెల్ కోసం ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వే ప్రారంభం



దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ :** రాష్ట్ర ప్రగతి దిశగా అడుగులు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, సైన్స్ ఆధారిత పద్ధతుల్లో నీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తోంది ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సజ్జల కలువ బీహెవియర్ కెనాల్ టన్నెల్ నిర్మాణ పనుల భద్రతా అంశాలపై సమగ్ర పరిశీలన కోసం ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ హెలిబోర్న్ మాగ్నెటిక్ సర్వే నేడు ప్రారంభమైంది ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నీటి పారుదల సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో ఎన్జీఆర్ఐ నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా 200 కిలోమీటర్ల మేర హెలికాప్టర్ ఫ్లైయింగ్ షెడ్యూల్ రూపొందించబడిందని. 24 మీటర్ల వ్యాసంతో ఉన్న స్పెషల్ ట్రాన్స్మిటర్ సాయంతో భూమి అడుగున 1000 మీటర్ల లోతు వరకు జియోలాజికల్ డేటా సేకరించనున్నారని తెలిపారు. ఈ హైటెక్ సర్వే ద్వారా టన్నెల్ మార్గంలో ఉన్న షీర్జోన్లు, నీటి ప్రవాహాలు, భూగర్భ లోపాలు వంటి అంశాలను ఖచ్చితంగా గుర్తించవచ్చని అన్నారు టన్నెల్ భద్రత, నాణ్యతకు శాస్త్రీయ ఆధారిత మానిటరింగ్ ద్వారా ఇది ప్రపంచ స్థాయి ఇంజినీరింగ్ ప్రాజెక్టుగా నిలుస్తుందని. ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి అయితే అది ప్రపంచ రికార్డ్ స్థాయిలో నమోదుకానుందని తెలిపారు 2025 ఫిబ్రవరిలో జరిగిన దుర్ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపథ్యంలో, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం అత్యంత జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు. ఈ దిశగా సాంకేతిక కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించగా, టన్నెల్ పనులను మరింత శాస్త్రీయంగా కొనసాగించేందుకు లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్ ప్రత్యేక సలహాదారుగా, కర్నల్ పరక్షిత్ మెహ్రా ను టన్నెల్ స్పెషలిస్టుగా నియమించారని గుర్తు చేశారు టన్నెల్ నిర్మాణం విజయవంతమైతే, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ ఇంజినీరింగ్ మ్యాప్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కేవలం నీటి ప్రాజెక్టు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టని అభివర్ణించాడు దేవరకొండ, అచ్చంపేట నియోజకవర్గాల మధ్య సజావుగా అనుసంధానం ఏర్పడేలా వంతెనలు, రహదారులు, అనుబంధ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయనున్నామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు ప్రజల అభివృద్ధి, ప్రాజెక్టుల భద్రత, సాంకేతిక నైపుణ్యం ఈ మూడింటిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నని అన్నారు

# నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలి

కొనుగోలులో వేలిముద్ర నిబంధనలు సడలించాలి


మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**అక్షర విజేత,రాయికల్ :** ఆహార ధాన్యాల అమ్మకంలో నిబంధనలతో కూడిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మక్కల,వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు పలు సమస్యలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరా 18 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు నిబంధనలతో రైతులు నష్టపోతున్నారని ఎకరా 30 క్వింటాళ్లు దాన్యం కొనుగోలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాశానని అన్నారు. ప్రభుత్వం పరిశీలించి 18 క్వింటాళ్ల నిబంధనను సడలించి ఎకరా 25 క్వింటాళ్లు కొనుగోలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు ఊరాట లభించిందన్నారు. ధాన్యం అమ్మేందుకు రైతులకు వేలు ముద్ర నిబంధనలతో కౌలు, వలస రైతులు ఇబ్బందులు పడతారని పాసుపుస్తకం, వ్యవసాయ శాఖ అధికారులు పంట సాగును పరిగణలోకి తీసుకొని ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు.అకాల వర్షానికి నేలకొరిగిన,ధాన్యం తడిసిన స్థానిక కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్ట వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తే ఎకరా 10 వేల చొప్పున నష్టపరిహారం అందిస్తుందన్నారు. కొనుగోలు ప్రారంభమైనప్పటికీ తూకంలో జాప్యం జరుగుతుందని అధికారులు స్పందించి తక్షణమే తూకం చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో ఆహార ధాన్యాల్లో సగటు నాణ్యత ప్రమాణాలు మొక్కజొన్న 14 శాతం మ్యాచర్, 6శాతం ఫారెన్ మ్యాటర్ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్,తలారి రాజేష్,బత్తిని భూమయ్య, షాకీర్, జలంధర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# చేవెళ్ళ రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్!

ప్రభుత్వం వెంటనే చేవెళ్ల రోడ్డు పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.!!

**అక్షర విజేత, శివంపేట :** చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం చేవెళ్ల రోడ్డులో రెండో ఘటన లారీ ఘటన మరవకముందే ఇది అదే రోడ్లో మళ్లీ జరగడం బాధాకరమని అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు - కంకర టిప్పర్ ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదం ఎంతో విషాదకరమని ఈ దుర్ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడాలని డిమాండ్ వ్యక్తం చేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యంఅందించాలిని, క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు.

# కిష్టంపేటకు బస్సు పునరుద్దరించాలని వినతి



**అక్షరవిజేత,రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని కిష్టంపేట గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరిద్దరించాలని గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సిరిపురం సత్తయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు తిరుమల శంకర్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు చిలక శ్రీనివాస్ సోమవారం రోజున ప్రజా వానిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల డిపో బస్సు జగిత్యాల నుండి కండ్లపెల్లి, కిష్టంపేట మీదుగా అల్లీపూర్, మండల కేంద్రం రాయికల్, దావన్ పెల్లి వరకు ఆర్టీసీ నడపడం వలన పలు గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేదని, ఏవో సాకులు చూపి ఆర్ టి సి వారు బస్సులు నిలిపేయడం వలన కిష్టంపేట గ్రామ ప్రజలు మండల కేంద్రం రాయికల్ వెళ్లాలన్న, జిల్లా కేంద్రం జగిత్యాల వెళ్లాలన్న 2.5 కిలోమీటర్లు నడిచి అల్లీపూర్ రోడ్డుకి వెళ్లి ప్రయాణం చేయవలసి వస్తుందని, ప్రజలు, స్త్రీలు, స్కూల్ విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికి ఎన్నిసార్లు ఆర్ టి సి అధికారులకు విన్నవించిన వారు బస్సును నడుపడం లేదని అన్నారు. కావున కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ బస్సును పునరుద్ధరింప జేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సిరిపురం సత్తయ్య, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు తిరుమల శంకర్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు చిలక శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్వాల పై అవగాహన

# కార్యక్రమం, నిర్వహించిన సీఐ సీతారాం







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21%-%2025 సందర్భంగా, కందుకూర్ పోలీస్ స్టేషన్ తరఫున రాచులూరు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే స్కూల్ అండ్ కాలేజీలో మాదకద్రవ్యాల ముప్పు నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండాలి అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి, సామాజిక బాధ్యతతో కూడిన అవగాహనను చూపారు. అనగా 03.11.2025 నాడు కందుకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. సీతారామ్ పోటీలో విజయం సాధించిన విద్యార్థులు శ్రీనివాస్, మధు, అనిల్ కుమార్, ప్రవీణ్, తేజ, మల్లేష్, మోక్షిత్ చందు అను వారికి బహుమతులు అందజేశారు విద్యార్థుల్లో ఉత్తేజం, స్ఫూర్తి బాధ్యతా భావాన్ని పెంపొందించేలా ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. దీప, సిప్ వి. మహేందర్ పోలీస్ సిబ్బంది. వి. రాజు, హెచ్ సి పాండురంగ రెడ్డి,పి సి. శేఖర్, పి సి మురళీ కృష్ణ,పి సి తదితరులు పాల్గొన్నారు. పోలీస్ శాఖ తరఫున ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంచుతూ, మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన సృష్టించడం ప్రధాన లక్ష్యంగా ఉన్నది. తెలియజేశారు,

# గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు తొలుగుతున్న అడ్డంకులు

భూ, స్థల నిర్వాసితులతో లక్ష్మారెడ్డి భేటీ

అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి: కే ఎల్ అర్







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ లో ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి వసతులతో తీర్చిదిద్దుతామని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలో 330 ఫీట్ల రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న యజమానులతో కేఎల్ఆర్ భేటీ అయ్యారు. అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని వారిని ఒప్పించారు. హెచ్ ఎం డిఏ లేఅవుట్ లో కొన్నవారికి పరిహారం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్లాట్ల యజమానుల అభిప్రాయాలు తెలుసుకున్న కిచ్చెన్న. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం, పరిహారం వచ్చేలా చేస్తామని చెప్పారు.విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు భవిష్యత్ తరాలకు ఇక్కడే వస్తాయని. విదేశీ ప్రమాణాలతో నిర్మితమవుతున్న గ్రీన్ ఫీల్డ్ రోడ్డులో భూములు, స్థలాలు కోల్పోతున్న వారికి పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు కేఎల్ఆర్ రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి. నిర్వాసితులకు ఎక్కువ పరిహారం వచ్చేలా చూడాలని కిచ్చెన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల నాయకులు సహా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు

# కోసం పరమేశ్వర్ రెడ్డి ప్రచారం





అక్షర విజేత, ఉప్పల్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ తదితర ప్రాంతాల్లో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని పరమేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ ,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్,జమీలాబేగం,పర్వతాలు,నూతుల కంటి రాజు,ముత్యాల బాబు,బాలరాజ్ ఫసి దుద్దీన్,మనోహర్,ఉపేందర్ రెడ్డి,జానీ తదితరులు పాల్గొన్నారు.


# చెన్నారం గ్రామం లో ఆటో బైక్ ఢీ

మెరుగైన వైద్యం కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు









**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా ఎదుల మండల పరిధిలో చెన్నారం గ్రామంలో కోట్ల శ్యామలమ్మ చేను దగ్గర ఆటో బైక్ ను ఢీ కొట్టిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. స్థానికుల సమాచారం మేరకు గోపాల్పేట్ మండలం అప్పైపల్లి పాల ఆటో చెన్నారం గ్రామంలో పాలు సరఫరా చేసి వెళుతుండగా వనపర్తి నుండి వస్తున్న అనంతపురం గ్రామానికి చెందిన బోయ రాములు తన కూతురుతో బైక్ పై వస్తుండగా ఆటో బైక్ ను డి కొనడంతో ఇద్దరికీ తీవ్రంగా గాయాలు అవడంతో వనపర్తి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం తరలించాలని స్థానికుల సమాచారం అయితే ఈనెల 5 తారీకు న తన కూతురు పెళ్లి ఉన్నది. ఇప్పుడు ఇలా జరగడం పలువురునీ బాధాకరానికి గురిచేస్తుంది.

## కొమురం భీం కాలనీ ని సందర్శించిన

## తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





**అక్షర విజేత, అదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా లోని జాగృతి జనం బాట లో భాగంగా కొమరం భీం కాలనీ లో నివసిస్తున్న, ఆదివాసీల కాలాని కి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కొమరం భీం కాలనీకి సందర్శించారు. ఆదివాసీలు పెద్ద ఎత్తున తుడుం, కాళీ కో మ్, పేపరే, డోల్ ,సన్నాయి, తో ఘన స్వాగతం పలికారు. అనంతరం కొమురం భీమ్ విగ్రహానికి పూజలు చేసి నివాళులర్పించారు. మాఊర్లో మారాజ్యం ఆదివాసీల ఐక్యత అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆదివాసీలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఇంటి స్థలాలకు పట్టాలు, నీళ్లు, కరెంటు, విద్య, వైద్య ,సౌకర్యాలు ఇప్పటివరకు తక్షణ మౌలిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారు అన్నారు. కొమురం భీం కాలనీ ఆదివాసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుతానని వారికి అండగా ఉంటానని, త్వరలోనే గవర్నర్ ను కలిసి వారి సమస్యలు వివరిస్తానని తెలియజేశారు.

**ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

గోడం గణేష్,జాగృతి స్టేట్ జనరల్ సెక్రెటరీ నవీన్ చారి,ఆదివాసి జాగృతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోని రాజు,అదిలాబాద్ ఇంచార్జ్ రంగినేని శ్రీనివాస్ ,పెందుర్ పుష్ప రాణి ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, గెడం విష్ణు యువజన సంఘం,ఆత్రం భుజంగరావు రైతు సంఘం అధ్యక్షులు,సోయం లలిత మహిళా సంఘండివిజన్ అధ్యక్షురాలు, ఆత్రంగణపతి డివిజన్అధ్యక్షుడు, మెస్రం తులసిరామ్ రైతు సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు, వేడామ ముకుందరావు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూడ్ కాల్ చేస్తే రూ.5వేలు

# గెస్ట్ హౌజ్ కు వస్తే రూ.10వేలు

వివాహితకు డెంటల్ డాక్టర్, రియాల్టర్ వేధింపులు

కమిషనర్ కు ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే వాట్సాప్ కాల్

కేసు నమోదు చేయాలని ఆదేశించిన పోలీస్ కమిషనర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా నడిచినప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్లని జాతిపిత మహత్మ గాంధీ అన్నారు. ఉపాధి కోసమో, ఉద్యోగం కోసమో, చదువు కోసమో బయటకు వెళ్లిన మహిళలకు రక్షణ లేకుండాపోతుంది. వారిపై పని చేసే చోటనే వేదింపులు అధికమయ్యాయి. సమాజంలో మహిళలు బయటకు వెళ్లి పని చేస్తేనే కుటుంబంతో పాటు తెలిసిన వారే చులకనగా చూసే సమయంలో ఆడవారు పని చేసే చోట జరుగుతున్న వేదింపులపై ఎవరికి చెప్పుకోలేక వారి దాష్టికాలకు బలవుతున్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన వివాహితను ఇద్దరు ప్రబుద్దులు లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారు. వాట్సప్ కాల్ చేయాలని, న్యూడ్ కాల్స్ చేయాలని వేధిస్తున్న వ్యవహారం ఫిర్యాదులతో వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ నగరానికి చెందిన ఓ యువతి తన వివాహానికి ముందు ట్రావెల్ కార్యాలయంలో రిసెప్షనిస్టుగా పని చేసేది. ఏడాది క్రితం వివాహం జరుగగా భర్త కోరిక మేరకు ప్రైవేట్ జాబ్ ను వదులుకుని ఇంటి వద్దే ఉంటుంది. తాను ట్రావెల్ ఏజంట్ కార్యాలయంలో పని చేసే చోట యజమాని భాముర్థి శ్రీనగర్ కాలనీకి చెందిన వ్యక్తి తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నామని యువతితో మాటలు కలిపాడు. ఆమె ఫోన్ నంబర్ తీసుకుని అప్పట్లో వెకిలి చేష్టలు చేసేవాడు. ఎక్కడ ఈ విషయం చెబితే యజమాని తన ఉద్యోగం తీసేస్తాడేమోనని, ఇంట్లో చెబితే ఉద్యోగం మానేయాలని కుటుంబ సభ్యులు చెబుతారేమోనని యువతి భయపడి అంతర్గతంగానే కుమిలిపోయింది. అదే సమయంలో నగరంలో డాక్టర్ల కాలనీగా పేరున్న ఖలీల్ వాడికి చెందిన డెంటల్ డాక్టర్ గా పని చేస్తున్న మరో వ్యక్తి టూరిస్టు వీసా కోసం ట్రావెల్ కార్యాలయంకు వచ్చి యువతి నంబర్ తీసుకున్నాడు. అతను కూడా యువతిని తరుచుగా వేదించడం ప్రారంభించాడు. ఒక వైపు రియాల్టర్, మరో వైపు డెంటల్ డాక్టర్ వేదింపులు భరించలేక ఏడాది క్రితం ఉద్యోగం మానేసి వివాహం చేసుకుంది. ఇటీవల కాలంలో పెళ్లయిన వివాహితకు రియల్ ఎస్టేట్ వ్యాపారి, దంత వైద్యుడి వేదింపులు ఎక్కువయ్యాయి. న్యూడ్ కాల్ చేస్తే రూ.5 వేలు ఇస్తామని, గెస్ట్ హౌజ్ కు వస్తే రూ.10 వేలు ఇస్తామని వాట్సాప్ కాల్, వీడియో కాల్స్ చేసి వేదించడం మొదలుపెట్టారు. నగరంలోని స్టార్ హెూటల్ ను బుక్ చేసామని రావాలని కోరుతూ కాల్స్ చేసి వేదింపులకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీసు ప్రజావాణి సందర్భంగా సదరు వివాహిత పోలీసు కమిషనర్ కు తన గోడును వెళ్లబోసుకుంది. అదే సమయంలో వివాహితకు వాట్సాప్ కాల్ రాగా స్వయంగా పరిశీలించిన పోలీసు కమిషనర్ ఉన్నఫళంగా కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వోను ఆదేశించారు.

# రాముని బండ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**అక్షర విజేత గజ్వెల్:** ప్రతి ఏటా కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ సీతారాముల రాముని బండ జాతర కు 50 వేల నుంచి 1 లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తామని జంగం రెడ్డిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొండయ్య అన్నారు.

## గోవిజ్ఞాన రాష్ట్రస్థాయి పరీక్షలలో

## విజయం సాధించిన రాయికల్ విద్యార్థులు





**అక్షరవిజేత,రాయికల్:** రాష్ట్రస్థాయిలో 2025 సం: గోవిజ్ఞాన పరీక్షలు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి 3 దశలలలో నిర్వహించడం జరిగిందని రాయికల్ గో సేవా ప్రముఖ్ శ్రీగద్దెసుమన్ తెలిపారు. గోవిజ్ఞానరాష్ట్ర స్థాయిపరీక్షలకు ఎంపికైన రాయికల్ పట్టణానికి చెందిన కొత్తపల్లి శ్రీరామ్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ రాయికల్ నుండి మరియు వివేకవర్ధిని పాఠశాల నుండి దొంతి శ్రీనిధి కడుకుంట్ల మన్విత్ పరీక్షలలో విజయం సాధించినందుకు రాయికల్ గో సేవా ప్రముఖ్ శ్రీ గద్దె సుమన్ విద్యార్థులకు ప్రశంస పత్రం లను అందజేసి అభినందించారు. పాఠశాల యజమాన్యాలను విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సందర్భంగా అభినందించారు కార్యక్రమంలో జిల్లా గో సేవా ప్రముఖ్ సంతోష్,గుణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలిప్రభుత్వానికి

# విజ్ఞప్తి చేసిన దొండపాటి రమేష్

తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ సాయం చేయాలని డిమాండ్.





**అక్షర విజేత ఖమ్మం :-** తుఫాన్ల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ పంట నష్టపరిహారం అందించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి రైతు సంఘం తరఫున వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం వర్షాలు, తుఫానుల ప్రభావంతో పెసర, పత్తి, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. పండిన పెసర పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల రైతులు దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పత్తి పంటను సకాలంలో సీసీఐ కొనుగోలు చేయకపోవడం వల్ల దళారీలు లాభాలు పొందుతున్నారని ఆయన విమర్శించారు.సీడు, మొక్కజొన్న వంటి పంటలకు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీలు, ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలని ప్రభుత్వాలను కోరారు. అలాగే, పంటల బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి, పంట నష్టపరిహారం బీమా ద్వారా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, రమేష్ ప్రసాద్, రవి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల,కళాశాలను ఆకస్మిక తనిఖీ

మండల విద్యాధికారి ఎ.వెంకటరాములు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాల కళాశాలను మండల విద్యాధికారి ఎ.వెంకటరాములు సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.8వ తరగతి విద్యార్థులకు సంబందించిన ఫర్టిలైజర్స్ పాఠ్యంశం పైన పఠన సామర్థ్యలను పరిశీలించడం జరిగింది.వారికి తరగతి గదిలో జరుగుతున్న భోదన అంశం గురించి క్లుప్తంగా వివరించారు.అలాగే అందరి విద్యార్థులకు కూడా పఠన సామర్థ్యం ఉండాలని తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.మధ్యాహ్నం భోజనం,స్కూల్ చుట్టూ పరిసర ప్రాంతం,పరిశీలించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబందించిన క్లాస్ రూమ్స్ కన్స్ట్రక్షన్ గురించి ఏఈ రాజేష్ రెడ్డితో పనుల వివరాలు తీసుకొని తగు సూచనలు సలహాలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్య సేకరణ కేంద్రాలపై
# వ్యవసాయ అధికారి పరిశీలన



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ మండలంలోని వీరోజి పల్లి ,జుక్కల్, కొత్తపేట ,రామోజీపల్లి వరి ధాన్య సేకరణ కేంద్రాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్యాడి శుభ్రపరిచే యంత్రం ద్వారా శుద్ధిచేసి తేమ శాతం 17 కంటే తక్కువగా ఉంచి సేకరణ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల ఇన్చార్జిలతో మాట్లాడుతూ ప్రామాణిక నాణ్యత ప్రమాణాలు (ఎఫ్ ఏ క్యూ) ప్రకారం ధాన్యాన్ని సేకరించాలని, అందులో తాలు, మట్టి పెళ్ళలు లేకుండా పరిశుభ్రమైన ధాన్యం మాత్రమే స్వీకరించాలని ఆదేశించారు. అధికారులు రైతులకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడం, ధాన్యం నాణ్యత పై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు.

# డాక్యుమెంట్స్ లేకుండా
# వాహనం నడుపుతే కఠిన చర్యలు




**అక్షర విజేత, కంగ్టి :** కంగ్టి మండలం హెచ్‌పీ బాంక్ సమీపంలో సీఈ, సిఐ మరియు స్థానిక పోలీస్ సిబ్బంది నిర్వహించిన వాహన తనిఖీలలో డాక్యుమెంట్స్ లేకున్న కారణంగా పది వాహనాలను సీజ్ చేశారు. సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకున్నది. తనిఖీలు తర్వాత డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, పింఛా బీమా పత్రాలు లేదా ఇతర తప్పనిసరి లేఖలు చూపలేకపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. అడిగిన ప్రశ్నలు బదులుగా ఇవ్వలేని లేదా మద్యపానంతో ప్రేరేపితంగా వాహనం నడిపించే సంశయం ఉన్న డ్రైవర్‌లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. వీటి భాగంగా వాహన సీజ్, భారీ జరిమానా, అవసరమైతే న్యాయ చర్యలు కూడా ఉంటాయన్నారు. పోలీసులు ప్రజలకు ముఖ్య గమనికగా డ్రైవింగ్‌కు ముందే అన్ని పత్రాలను కలిగి ఉండాలని, పౌరుల సురక్షత కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంతకుముందుగా కూడా ఇలాంటి ఉల్లంఘనలను తగ్గించేందుకు స్థానిక ట్రాఫిక్ విభాగం అవగాహనా కార్యక్రమాలు చేపట్టనుందని అధికారులు చెప్పారు. పట్టుబడిన వాహనాల వివరాలు, యజమాని మరియు డ్రైవర్ సమాచారాన్ని నమోదు చేయగా, అవసరమైన తదుపరి చర్యలు నెరవేర్చనున్నట్టు తెలిపారు. మండలంలో రహదారి సురక్షతపై పోలీస్ చర్యలు నిరంతరం ఉచ్చంగా ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు ౹ ఎవరైనా డాక్యుమెంట్స్ లేకుండా లేదా మద్యపానం చేస్తూ వాహనం నడిపిస్తే కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

# బి సి 42శాతం రిజర్వేషన్ అమలుకై
# సాధన సమితి తరపున మెమోరండం అందజేత



**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో సోమవారం రోజున బిసి 42శాతం రిజర్వేషన్ అమలుకై సాధన సమితి జిల్లా జె. ఎ సి నిర్వకులు రాంపాక సుధాకర్ మహారాజ్ ఆధ్వర్యంలో తాహశీల్దార్ రమేష్ బాబుకు మెమొరండం సమర్పించారు, అనంతరం సుధాకర్ మాట్లాడుతూ, జనాభా దమాషా ప్రకారం 57శాతం ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ చట్టసభలలో న్యాయం జరగాలంటే రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, మరియు శాసనసభ ఏకపక్షంగా తీర్మానం చేసి రాష్ట్రపతి ఆమోదానికై బిల్లు పంపితే బిల్లు అమలు కాకుండా బిజెపి పార్టీ అడ్డు కాలు పెట్టి అర్థంలేని తర్కవాదానికి దిగుతుందని, ఇప్పటికైనా బీసీ 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదితం చేయకపోతే ఎస్సీ ఎస్టీ బీసీ జె. ఎ. సి, తరపున రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు చేసి బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పవలసి వస్తుందని హెచ్చరించి పలు డిమాండ్లు చేశారు.

1) రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ 3 మరియు నాలుగు ద్వారా మార్చి 2025లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఆమోదించాలి.

2)ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రము వద్ద తొమ్మిదవ షెడ్యూల్ చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలి.

3)కేంద్రంపై ఒత్తిడి పెంచి నైన్త్ షెడ్యూలు అమలు చేయించే బాధ్యత తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి,

4) ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు దోనికన రామన్న గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు భారి రమేష్ యాదవ్,మంచాల శ్రీశైలం యాదవ్, మాదిగ జాగృతి మండల అధ్యక్షులు హెచ్. రాజేష్ మహారాజ్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య మహారాజ్, హెచ్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధన కోసం పోరాడుదాం


## కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** భూమి,భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం అణగారిన వర్గాల స్వేచ్ఛ కోసం ఎర్రజెండా ఎత్తిపట్టి పోరాడి అసువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. ఈ రోజు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సుందరయ్య నగర్ లో మాస్ లైన్ పార్టీ జెండా ను ఆ శాఖ కార్యదర్శి జక్కుల శేషగిరి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల ఒకటి నుండి ఏడవ తారీకు వరకు అమరవీరుల వారోత్సవాల పిలుపులో భాగంగా సూర్యాపేట పట్టణంలోని సుందరయ్య నగర్ లో నిర్వహించడం జరిగింది.సూర్యపేట పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా గుంతల రోడ్లు, డ్రైనేజీ సమస్య, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు వీటితోపాటు ప్రభుత్వ దావకానాల్లో సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పై సమస్యలన్నీ పరిష్కారం అయ్యేవరకు మా పార్టీ ఆధ్వర్యంలో అమరుల స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, కోశాధికారి మోటకట్ల జయమ్మ, పరమేశ్, కులుకులపల్లి వెంకన్న, పున్నమ్మ, నీరుటి ఎల్లయ్య, సరస్వతి, నాగలక్ష్మి,యాకమ్మ,దుర్గమ్మ, జక్కుల రాణి, మేరమ్మ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ లారీ ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో












## తాండూరు ప్రాంతానికి చెందిన 13 మంది మృతి

## తాండూరు మొదటి బస్సు మిగిల్చిన శోకం

**అక్షర విజేత, తాండూరు :** రంగారెడ్డి జిల్లా చేవేళ్ల మండలం మీర్జాగూడ లో సమీపంలో జరిగిన ఆర్టీసీ బస్సు టిప్పర్ లారీ ఘోర రోడ్డు ప్రమాదం లో వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలోని పలువురు కుటుంబాలలో అంతులేని విషాదంను మిగిలిచ్చింది. ఈ ప్రమాదంలో సుమారు 13 మంది దుర్మరణం చెందారు. ఒక్కో కుటుంబంలో ఒక్కొక్కరి విషాదగాథ అందరిని కన్నీళ్లు పెట్టిస్తోంది. ముగ్గురు అక్కా చెల్లెళ్లు ఒకేసారి తాండూరు నియోజకవర్గం యాలాల మండలం పేర్కొంపల్లికి చెందిన ఎల్లయ్య గౌడ్ చాలా ఏళ్ల క్రితం తాండూరు పట్టణానికి వలస వచ్చారు. ఆయనకు నలుగురు కూతుళు ,. ఒక కుమారుడు ఉన్నారు. పట్టణంలోని వడ్డెర గల్లిలో ఉంటూ ఎల్లయ్య గౌడ్ ట్రావెల్ ఏజెన్సీ నడిపిస్తూ పిల్లలను చదివించారు. ఇటివలే పెద్ద కూతురు అనూష వివాహము ఘనంగా జరిపించారు. రెండో కూతురు తనూష ఏంబీఏ చదువుతూ ఉద్యోగం చేస్తుంది. మూడో కూతురు సాయిప్రియ హైదరాబాద్లోని కోటి వుమెన్స్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్, నాలుగో కూతురు నందిని అదే కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుండగా.. కుమారుడు తాండూరు పట్టణంలోనే ఓ ప్రవేటు స్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. గతల 15న జరిగిన పెద్ద కూతురు అనూష వివాహము కోసం వచ్చిన తనూష, సాయిప్రియ, నందినిలు సోమవారం పరీక్షలు ఉన్నాయని చెప్పి తాండూరు బస్టాంట్ నుంచి వెళ్లిన బస్సులో హైదరాబాద్ బయల్దేరారు. కుటుంబంతో కలిసి ఆనంద క్షణాలు గడిపిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు ఒకేసారి దుర్మరణం చెందారు. ఈ సంఘటనలో కుటుంబంలో ఆనంద క్షణాలు ఆవిరి అయ్యాయి. అక్కా చెల్లెళ్ల అంత్యక్రియలను వారి స్వగ్రామం పేర్కంపల్లిలో నిర్వహించారు.

**అత్తారింటికి వెళుతుండగా తల్లీ.. చిన్నారి**

తాండూరు పట్టణం ఇందిరానగర్ కు చెందిన ఖాలీద్ వెల్డర్ గా పనిచేస్తున్నారు. ఆయన కూతురు సలేహా(20)ను కొన్నేళ్ల క్రితం వాహిద్తో వివాహము జరిగింది. వాళ్లు హైదరాబాద్ లోని సాహిన్ నగర్ లో ఉంటున్నారు. ఇటీవలే సలేహా కాన్పుకోసం వచ్చి పండంటి పాపకు జన్మనిచ్చింది. అయితే తండ్రి ఖాలిద్ కూతురును హైదరాబాద్ లో అత్తారింట్లో వదిలేందుకని పసికందుతో కలిసి బయల్దేరారు. చేవేళ్ల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి సలేహాతో పాటు రెండు నెలల చిన్నారి దుర్మరణం చెందారు. తండ్రి ఖాలీద్ కూడా మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న రెండు కుటుంబాల సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

**ఉన్నత చదువుల కోసం వెళుతూ**

యాలాల మండలం లక్ష్మీ నారాయణపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, అలివేలుల కూతురు అఖిల రెడ్డి(20) హైదరాబాద్ లో ఏంబీఏ చదువుతోంది. సెలవుల్లో భాగంగా సొంతూరుకు వచ్చిన అఖిల రెడ్డి సోమవారం ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ బయల్దేరింది. చేవళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ లో ఉన్న కంకర మీదపడి బస్సులోనే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు గుండెలవిసేలా విలపించారు.

**కంకరలో కూరుకుపోయి.. తల్లడిల్లిన తల్లి మృతి**

తాండూరు పట్టణం విశ్వంబర కాలనీకి చెందిన అబ్దుల్ మాజిద్ పట్టణంలోని ఓ బేకరీలో పనిచేస్తున్నాడు. సోమవారం మాజిద్ తన భార్య తబస్సుమ్ భేగం(35)తో పాటు ముగ్గురు పిల్లలతో కలిసి తాండూరులోని హైదరాబాద్ కు వెళుతున్నారు. ఆసుపత్రి పనిమీద కుటుంబంతో కలిసి ఆర్టీసీ బస్సులో బయల్దేరారు. చేవేళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కంకరలో కూరుకుపోయిన తల్లి తబస్సుమ్ తల్లడిల్లి తనువు చాలించింది. భర్త, పిల్లలు సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటనతో కుటుంబంలో విషాదం నిండింది.

**తల్లిని చూసేందుకు వచ్చి..**

కర్ణాటక రాష్ట్రం ముదేళ్లి సమీపంలోని బానూరు ప్రాంతానికి చెందిన నాగమణి(45) తాండూరులో ఉంటున్న తల్లి వద్దకు మూడు రోజుల క్రితం వచ్చింది. అనారోగ్యానికి గురైన తల్లిని పలకరించి.. మూడు రోజుల పాటు ఇక్కడే గడిపింది. అయితే హైదరాబాద్ లో ఉంటున్న పిల్లల వద్దకు వెళ్లేందుకు తాండూరు నుంచి ఆర్టీసీ బస్సులో బయల్దేరింది. చేవేళ్ల వద్ద జరిగిన ప్రమాదంలో నాగమణి కూడా దుర్మరణం పాలయ్యింది. దీంతో కుటుంబీకులు కన్నీరు.. మున్నీరుగా విలపించారు.

**మొదటి బస్సు.. చివరి సర్వీసు..**

రంగారెడ్డి జిల్లా చేవేళ్ల మండలం మీర్జాగూడలో ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు(టీజీ 34 టీఏ 6354) తాండూరు నుంచి మొదటి బస్సుగా బయల్దేరింది. బషీరాబాద్ మండలం మంతట్టి గ్రామానికి చెందిన దస్తగిరి బాబా(45) అనే ఈ బస్సు డ్రైవర్ తాండూరు పట్టణానికి వలస వచ్చారు. సుమారు 20 ఏండ్లుగా తాండూరు పట్టణం పాత తాండూరులో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గతంలో టిప్పర్, లారీ డ్రైవర్ గా పనిచేసేవాడు. దాదాపు పదేళ్లుగా ఆర్టీసీ ప్రైవేటు బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సోమవారం నడిపిన ప్రైవేటు బస్సుకు పది రోజుల క్రితమే డ్రైవర్ గా చేరాడు. ప్రతి రోజూ ఇదే బస్సు హైదరాబాద్ కు మొదటి సర్వీసు బస్సుగా వెళుతోంది. సోమవారం మొదటి సర్వీసుగా వెళ్లిన బస్సు ప్రమాదానికి గురికావడంతో అతనికి చివరి సర్వీసుగా మిగిలింది. గత రెండేళ్ల క్రితం వికారాబాద్ అనంతగిరి సమీపంలో ప్రైవేటు బస్సు నడుపుతుండగా బ్రేకులు ఫేయిల్ కావడంతో అప్పట్లో చాకచక్యంగా వ్యవహరించి అందరిని కాపాడారు. కాని సోమవారం జరిగిన ప్రమాదం నుంచి తప్పించలేకపోయి.. తానుకూడా చనిపోయాడు.

**దవాఖాన కోసం వెళ్లి.. భార్య, భర్తల మృతి**

యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందెప్ప, లక్ష్మీ భార్య భర్తలు కూడా బస్సు ప్రమాదానికి బలై పోయారు. లక్ష్మీకి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆసుపత్రి కోసం అని ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ కు బయల్దేరారు. చేవేళ్ల దగ్గర జరిగిన టిప్పర్ లారీ, ఆర్టీసీ బస్సు ప్రమాదంలో భార్య భర్తలు బందెప్ప, లక్ష్మీలు మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న కుటుంభీకులు, వారి కూతుళ్లు భవాని, శివలీలు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. తల్లిదండ్రుల మృతితో చిన్నారులు ఆనాథలుగా మారారు

# యువత భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది



విద్యతో పాటు విలువలు సమాజ సేవతోనే నిజమైన ఇంజనీర్‌గా ఎదగాలి.

ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండండి.

మై భారత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

విద్యార్థుల్లో చైతన్యం పెంపు.

బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు అందజేత.

జిల్లా ఎస్పీరావుల గిరిధర్,

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆడిటరియంలో విద్యార్థినీ విద్యార్థులకు మై భారత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిపించారు. అనంతరం మూడు రోజులుగా నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ భవిష్యత్తు నిర్మాతలు. టెక్నాలజీతో పాటు మానవతా విలువలను అలవర్చుకోవాలి. ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలు భవిష్యత్తును చెడగొడతాయి. సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయడం ద్వారానే మీరు నిజమైన ఇంజనీర్ అవుతారు. వనపర్తి జిల్లాకు మీరు దేశంలో మంచి పేరు తీసుకురావాలని నేను ఆశిస్తున్నానని క్రమశిక్షణతో ముందుకు సాగడం.టెక్నాలజీతో పాటు నీతి, మానవత్వం, బాధ్యత అనే విలువలు మీలో నిండాలి. మీరు భవిష్యత్తు నాయకులు, ఆవిష్కర్తలు, దేశాన్ని ముందుకు నడిపే శక్తి. వనపర్తి యువత దేశానికి దారి చూపేలా నిలవాలి. మీ ప్రతిభతో వనపర్తి పేరు దేశవ్యాప్తంగా వినిపించండి. కృషి, క్రమశిక్షణ, విలువలతో సాగితే.విజయం తప్పక మీ సొంతమవుతుందని ఎస్పీ తెలిపారు. అనంతరం మూడు రోజులుగా నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు జిల్లా ఎస్పీ గారు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కళాశాల వైస్ ప్రిన్సిపల్, బి.వి.రాం నరేష్ యాదవ్,అసోసియేట్ ప్రొఫెసర్, సిహెచ్ ఆశాజ్యోతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, రాజేందర్ గౌడ్, ప్రోగ్రాం వాలంటరీ, అవినాష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



### వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏవి స్వాతి

**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏవి స్వాతి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల సహాయంతో ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది.దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును మండలంలోని అన్ని గ్రామాలలో పశు వైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి మూడు నెలల వయస్సు దాటిన గేదె జాతి మరియు గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నామన్నారు.గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి అని ఇది పేకర్నో వైరస్ వలన సోకుతుంది అని అన్నారు.మన రాష్ట్రంలో ఎక్కువగా ఓ,ఏ,ఏఎస్ఐఏ-1 అనే స్ట్రెయిన్స్ వలన సంభవిస్తుంది.ఈ వ్యాధి సోకడం వలన మరణాల శాతం ఎక్కువ ఉంటుందన్నారు.పశువుల్లో ఉత్పాదకశక్తి,పునరుత్పత్తిశక్తి సామర్థ్యం కుంటుపడుతుంది.ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల్లో కంటే సంకరజాతి పశువుల్లో ఎక్కువగా ఉంటుంది.మార్చి, ఏప్రిల్,ఆగస్టు,సెప్టెంబర్ మాసాలలో ఎక్కువగా ఈ వ్యాధి వస్తుంది అన్నారు.ఈ వ్యాధి సంభవిస్తే పాడిరైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి పాడి రైతులు ఈ వ్యాధి సోకినట్లయితే గుర్తించవలసిన లక్షణాలు శరీర ఉష్ణోగ్రత 104ఫీ నుండి 106ఫీఫారన్ హిట్స్ పెరిగి పశువులు నీరసించిపోతాయి.అలాగే నోరు మరియు గిట్టల మధ్యన బొబ్బలు ఏర్పడి అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు మరియు పుండ్లు లాగా మారి నొప్పివలన పశువులు మేత,నీరు తీసుకోక నీరసంతో చనిపోతాయి.నోటి నుంచి చొంగ కారుతుంది.పాలు దిగబడి గణనీయంగా తగ్గిపోతుంది.గిట్టలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేవు.వ్యాధి సోకిన ఆవులు,గేదెల పాలు తాగిన దూడలు కూడా మరణించే అవకాశం ఉంటాయి కాబట్టి వీటికి నివారణ చర్యలు పశువుల పాకలను శుభ్రంగా ఉంచాలి. నాలుగు నెలల వయసు దాటిన దూడలకు మరియు పెద్ద పశువులకు,చూడిపశువులకు ఏడాదికి రెండుసార్లు అనగా ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి.అలాగే వ్యాధి సోకినా పశువులను వేరు చేసి పుండ్లను పొటాషియం పరమాంగనేట్ ద్రావణంలో కడిగి నోటి పుండ్లకు బోరో గ్లిజరిన్ పూయాలి.వెంటనే సమీప హర్ష వైద్యుని సంప్రదించి చికిత్స అందించాలని పాడి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏవి స్వాతి తో పాటుగా గంగరాజు లైవ్ స్టాక్ అసిస్టెంట్,ఎండి.ఖుద్రాతుల్లాకాన్, వెంకటస్వామి,రాజు ఆఫీస్ సబార్డినేట్స్,మద్దిలేటి,రాజు గోపాలమిత్రలు, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చేపల ఉత్పత్తిలో దేశానికే ఆదర్శంగా నిలపడమే ప్రభుత్వ ధ్యేయం..



రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని చేపల ఉత్పత్తిలో దేశానికే ఆదర్శంగా నిలపడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, కాబట్టి అన్ని జిల్లాల్లో చేప పిల్లల విడుదల ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. సోమవారం మంత్రి వాకిటి శ్రీహరి మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిల తో కలిసి రాష్ట్రంలో చేప పిల్లల విడుదల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టర్ల పర్యవేక్షణలో, పారదర్శకంగా చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. నవంబర్ 20 లోపు అన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధుల తో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను ప్రారంభించాలని సూచించారు.ఇప్పటికే చేప పిల్లల విడుదల కార్యక్రమం ప్రారంభించిన జిల్లాల్లో వేగవంతం చేయాలని, ఇంకా ప్రారంభం కాని చోట త్వరితగతిన స్టార్ట్ చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రాన్ని చేపల ఉత్పత్తిలో దేశానికే ఆదర్శంగా నిలపడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. చేప పిల్లలను విడుదల చేసిన ప్రతి చెరువు, రిజర్వాయర్ వద్ద అన్ని వివరాలతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.వీసీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ త్వరలోనే నిబంధనల ప్రకారం జిల్లాలో చేప పిల్లల విడుదల ప్రక్రియ చేపడతామని తెలియజేశారు.సమావేశంలో మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాధవుడికి వారసులు.. యాదవులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### అత్యంత ఘనంగా షాద్ నగర్ లో సదర్ ఉత్సవాలు..

### షాద్ నగర్ లో ఆకట్టుకున్న యాదవుల సంస్కృతిక ప్రదర్శనలు..





**అక్షర విజేత షాద్నగర్ :** సాక్షాత్తు మనం దైవంగా కలుసుకునే ఆ మాధవుడికి వారసులైన యాదవులు నిజమైన, నికార్సైన సమాజ సేవకులని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో దంగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగిన సదర్ ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంలో నైనా ఇతర రంగాలలోనైనా నాటి నుంచి నేటి వరకు యాదవులు కీలకపాత్ర పోషించారన్నారు. పాడి ఉత్పత్తి ద్వారా ప్రజల ఆరోగ్యాలను సంరక్షించే పాత్రను కూడా యాదవులు పోషిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యతను ఇచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యాదవులు కూడా నిజాయితీగా సేవలు అందించి సమాజంలో ఎన్నో మార్పులకు కారణమయ్యారని ప్రశంసించారు. సదరు ఉత్సవాలను అధికారికంగా ప్రభుత్వం గుర్తించడం సంతోషకరమన్నారు. ప్రతి ఏటా రాజధాని హైదరాబాదు తో సహా ప్రతి చోట సదరు ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, కానీ ఎక్కడ కూడా ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంతంగా కార్యక్రమాలను ముగిస్తున్నారని ఇది యాదవుల గొప్పతనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. సదర్ సంబరాలను పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యాదవులకు తాను నిరంతరంగా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. దేశంలో యాదవులు లేని గ్రామం ఎక్కడ ఉండదని, ప్రతి గ్రామానికి సేవలు అందించిన చరిత్ర వారికి దక్కుతుందని అన్నారు. యాదవులను రాజకీయంగా మరింత ముందుకు తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, స్వయంగా తాను కానీ కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ సదర్ కార్యక్రమం లో సదర్ కమిటీ అధ్యక్షులు దంగు శ్రీనివాస్ యాదవ్, రఘునాథ్ యాదవ్, నడికూడ యాదగిరి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిబి గూడెం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్ల లో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్ రవి, పోలగాని బాలు గౌడ్, రుద్రంగి రవి, టీఎంసీ శ్వేత, సి ఓ ఉమారాణి, ఏఈఓ శైలజ రెడ్డి, ఆర్పి లు బీబీ నిర్మల, సరిత, వనిత, అధ్యక్షురాలు స్వప్న, కమిటీ సభ్యులు మహి, జ్యోతి, సుగుణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి

### మరిపెడ సీఐ రాజకుమార్



**అక్షర విజేత మరిపెడ :** విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డు కావద్దని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఆత్మగౌరవంతో ఎదగాలని మరిపెడ సిఐ రాజకుమార్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 130 మంది పేద విద్యార్థులకు షూస్ జతలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోజు మాదిరిగానే గ్రౌండ్ కు వెళ్లి వస్తుండగా ఒక విద్యార్థిని కోతులు తరుముతుండగా అడ్డుకున్నానని,ఆ విద్యార్థిని ఆపి ప్రశ్నిస్తే పాఠశాల పేరు కూడా సరిగా చెప్పలేకపోతూ ఉండడం,నీట్ గా డ్రెస్ వేసుకున్న కాళ్లకు చెప్పులు లేక పరిగెత్తడానికి ఇబ్బంది పడడం గమనించానని,ఆ విద్యార్థిని తన వాహనంలో ఎక్కించుకొని పాఠశాలలో వద్ద వదిలిపెట్టగా క్లాస్ కి వెళ్ళాడని,ఆ సందర్భంలో అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు కొందరికి సరిగా చెప్పులు లేనట్లు గమనించడం జరిగిందని,వెంటనే పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడడి,ఆ పాఠశాలలో రెండవ తరగతి చదువుకుంటున్న లక్ష్మయ్య అనే ఆ విద్యార్థితో పాటుగా అక్కడ చదువుకుంటున్న 130 మంది విద్యార్థులకు సొంత ఖర్చుతో 35 వేల రూపాయల విలువైన షూస్ లను ఇప్పించడం జరిగిందని,తన వంతు కర్తవ్యంగా సమాజానికి తిరిగి ఎంతో కొంత చేయూతనివ్వడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా కొత్త షూస్ జతలు అందుకున్న విద్యార్థులు మురిసిపోతూ చప్పట్లతో సీఐ రాజకుమార్ కు కృతజ్ఞతలు తెలుపగా,పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సిఐ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, సందీప్,మహేష్,సిబ్బంది,హెడ్ కానిస్టేబుల్ వాల్యా, కానిస్టేబుల్ శ్రీనివాస్,గన్మెన్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# మొంత తుఫాన్ కు నష్టపోయిన పంటలను పరిశీలించిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్







**అక్షర విజేత:రఘునాథపల్లి :** మండల కేంద్రంలో మోంథా తుఫాన్ దాటికి నష్టపోయిన పంటలను సోమవారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్ పరిశీలించడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు పుప్పాల వేణు ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.... రైతుల కష్టానికి, పంట నష్టానికి అంతా కాంగ్రెస్ వైఫల్యమే కారణమని, ఫసల్ భీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేసి ఉంటే రైతులకు నష్టం వచ్చేది కాదని న్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపి, పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన ప్రతి గింజకు పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక దిక్కు చేతికి వచ్చిన పంట నేలపాలు అయ్యి రైతులు దుఃఖ సాగరంలో ఉంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు జూబ్లీహిల్స్ ఎలక్షన్ల కోసం ఒకే నియోజకవర్గంలో తిరుగుతుండటం సిగ్గుచేటు అని అన్నారు.అదేవిధంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి దగ్గరలో నేషనల్ హైవే163 రోడ్డు వర్షం పడ్డప్పుడల్ల వరద నీరు పోయి రోడ్డు దెబ్బతింటుందని,ఆర్టీసీ బస్సు కూడా ఆ వరదలో చిక్కుకుని ప్రయాణికులు ఇబ్బంది పడ్డారని వెంటనే అక్కడ వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ మేడిపల్లి వెంకటేష్, సీనియర్ నాయకులు వల్లాల ఉపేందర్, చందర్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజకుమార్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్, రైతులు, తదితరున్నారు పాల్గొనడం జరిగింది.

# యాదవుల ఖదర్ దున్నపోతుల సయ్యటాల సదర్

### సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అందరి మనసులు గెలుచుకున్న ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్!






**అక్షర విజేత షాద్నగర్ :** షాద్‌నగర్‌లో మున్సిపాలిటీ లోని కేశంపేట రోడ్డులో జరిగిన సదర్ ఉత్సవాలను అద్భుతంగా, ఆహ్లాదకరంగా నిర్వహించిన ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ అందరి ప్రశంసలు అందుకున్నారు. ప్రతి ఒక్కరినీ ఆహ్వానించి, గౌరవించి, సదర్ ఉత్సవాన్ని మరపురాని పండుగగా మార్చారు. యాదవ సమాజ ఐక్యత, సంప్రదాయ వైభవం ప్రతిబింబించేలా సదర్ పండుగ కార్యక్రమాలు విజయవంతంగా సాగాయి. సదర్ అంటే ఇలాగే ఉండాలి అనేలా అందరికీ గుర్తుండేలా నిర్వహించారు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ అని పలువురు అభినందించారు. ప్రజల మనసుల్లో నిలిచిపోయిన సదర్ ఉత్సవం. ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున యాదవ సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసరబాద్ లోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహశీల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, పాత బస్టాండ్ రోడ్ లోని సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీసత్య సాంబశివస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం, శివలింగాకృతిలో దీపోత్సవం, ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక పురాణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత దేవాలయ అధ్యక్ష , కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త,బ్రాహ్మండ్లపల్లి మురలీధర్ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు,దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి లింగారెడ్డి,నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, పాటి వనజ,ముదిరెడ్డి ప్రభావతి, యామా విజయలక్ష్మి, మహంకాళి కవిత, బచ్చు నీరజ, దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ బట్టారం వంశీకృష్ణ శర్మ, గోమఠం రాఘవాచార్యులు,అశోక్ మిశ్రా దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు నా వయసు తగుతుంది

### బంగారం రేటు పెరుగుతుంది.. నటి హాట్ కామెంట్స్







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బుల్లితెర నుంచి వెండి తెరకు షిఫ్ట్ అయిన హాట్ బ్యూటీ అనసూయ భరద్వాజ్ తన అందచందాలతో నిత్యం సోషల్ మీడియాను వేడెక్కిస్తుంటుంది. హాట్ హాట్ ఫోజులతో కుర్రాళ్ల మతి పోగొడుతుంది. అంతేనా.. తనపై ఎవరైన అసభ్యకరంగా కామెంట్స్ చేస్తే వారిని ఉతికి ఆరేస్తుంది. తాజాగా ఈ రంగమ్మత్త ఆసక్తికర కామెంట్స్ చేసింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మణిముఖర జ్యువెలర్స్ను ప్రారంభోత్సవం అనంతరం అనసూయ మాట్లాడుతూ.. రోజురోజుకీ నా వయసు తగ్గుతుంది.. బంగారం రేటు పెరుగుతుందని హాట్ కామెంట్స్ చేశారు. ఆఫర్లు ఉన్నప్పుడే బంగారం వెనకేసుకోవాలన్నారు. బంగారం అనేది మహిళలకి సౌందర్యంగా.., మగవారికి పొదుపు లాగా ఉంటుందన్నారు. బంగారం తక్కువ రేటు ఉన్నప్పుడే కొనుగోలు చేసి పొదుపు చేసుకోవాలని సూచించారు. మహిళలు క్రికెట్లో చరిత్ర సృష్టించి మొదటిసారి భారతదేశానికి వరల్డ్ కప్ తేవడంపై అనసూయ సంతోషంగా వ్యక్తం చేశారు. దేశానికి వరల్డ్ కప్పు రావడం ప్రతి మహిళకు గర్వకారణమన్నారు. వీరోచిత పోరాటం చేసి దేశానికి వరల్డ్ కప్పు తెచ్చిన మహిళా క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అర్జున్ రెడ్డి ఫేమ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వం వహిస్తున్న ప్రభాస్ స్పిరిట్ సినిమాలో తను నటించడం లేదని అనసూయ క్లారిటీ ఇచ్చారు. స్పిరిట్ సినిమాలో నేను నటిస్తున్నానని సోషల్ మీడియాలో వచ్చే వార్తల్లో నిజం లేదని ఆమె తేల్చి చెప్పారు. పెద్ది సినిమాపై మాట్లాడుతూ మా బుచ్చిబాబుతో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తుండటంతో అంచనాలు మించిపోయాయన్నారు. పెద్ది సినిమాకి దర్శకత్వం వహిస్తున్న బుచ్చి మామయ్యకి ఆల్ ది బెస్ట్ అని తెలిపారు.

# మణిముఖర గోల్డ్ షాప్ ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి

### ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన సినీ నటి,జబర్దస్త్ ఫేమ్ అనసూయ భరద్వాజ్










**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మణిముఖర్ జ్యువెలర్స్‌ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన జబర్దస్త్ షో, పుష్ప మూవీ ఫేమ్ అనసూయ. ఆమెను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. షాప్‌లోని నగలను పరిశీలించిన అనంతరం అనసూయ మీడియాతో మాట్లాడారు. నాణ్యమైన ఆభరణాలు వినియోగదారులకు అందించి వారి మనసులను గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. నమ్మకంతోనే వ్యాపారాలు ముందుకు సాగుతాయని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రాజధానిని తలదన్నేలా కార్పొరేట్ స్థాయిలో జ్యువెలర్స్ షాప్‌ను ఏర్పాటు చేసిన తెడ్ల కిషోర్, ఉమ మహేశ్వరి, వారి కుమారుడు సాయి కిరణ్, చాందినీ, సుహాస్, సంతోషి లను ఆమె అభినందించారు.ఈ సందర్భంగా వేణారెడ్డి గారు మాట్లాడుచూ గత 13 సంవత్సరాలుగా సాయి సంతోషి జ్యువెలర్స్ ద్వారా వినియోగదారుల మనసులు గెలుచుకున్న వారు, నూతనంగా ప్రారంభించిన మణిముఖర జ్యువెలర్స్ తో తమ వ్యాపార పరంపరను కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింతమళ్ళ రమేష్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులు దారావత్ వీరన్న, జ్యువలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్, కోశాధికారి బూర్లే మధు, ముప్పారపు బాబురావు, ముప్పారపు నాగేశ్వర్ రావు, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్, గుండా శ్రీధర్, బ్రహ్మ దేవర సోమయ్య,కక్కిరేణి ప్రసాద్, మరియు పట్టణ ప్రముఖులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియచేశారు

# ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ ను అభినందించిన అధికారులు

**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్నటువంటి డాక్టర్ బి. సంతోష్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణ మరియు కళాశాల విద్య కమిషనర్ ఎ.దేవసేన అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరులో ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో గేల్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ వారి సహకారంతో నాలుగు కోట్లు మంజూరు చేయించి నూతన కళాశాల భవనాన్ని నిర్మించినందుకు అలాగే ప్రస్తుతం పరకాలలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కృషి చేసినందుకు మరియు డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచడంతోపాటు వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నందుకుగాను అక్టోబర్ 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ సమావేశంలో డాక్టర్ బి. సంతోష్ కుమార్ ను అధికారులు ప్రశంసించి, అభినందించారు. అంతేకాకుండా కళాశాల అభివృద్ధికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువచ్చినట్లైతే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినారని ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ తెలిపారు.

# చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం

పాలకుల నిర్లక్ష్యమే ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థుల్ని, పేద ప్రజల్ని బలి చేసింది

వరుస ప్రమాదాలు జరుగుతున్న పాలకులకు కనబడడం లేదా

బస్సు ప్రమాద ఘటనలో 24 మందికి పైగా మరణించడం చూస్తుంటే హృదయం చలిస్తుంది

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరమైందని, రోడ్డు విస్తరణ పనులపై పాలకుల నిర్లక్ష్యమే ప్రజల ప్రాణాలను బలి తీసుకుందని, బస్సు ప్రమాదంలో 24 మందికి పైగా మరణించడం చాలామంది గాయాలపాలవ్వడం చూస్తుంటే హృదయం చలించిపోతుందని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని క్షతగాత్రులైన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉరెంట మాదిగ డిమాండ్ చేశారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనకు సంబంధించి ఎమ్మార్పీఎస్ పరంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఇదివరకు ప్రమాదాలు జరుగుతున్న, ప్రజల ప్రాణాలు పోతున్న పాలకుల పట్టింపులేని ధోరణి, తీవ్రమైన నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని అన్నారు

# గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ"





**తుర్కపల్లి అక్షర విజేత :** గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దత్తాయ పల్లి పశు వైద్యాధికారి డాక్టర్ జై రామారావు అన్నారు.సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేందర్, షంషుద్దీన్, శేఖర్ హర్ష వీరు నాయక్ మహేష్ పశువైద్య సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు

# ఔట్సోర్సింగ్ ఉద్యోగ భద్రతకై చలో పాలమూరు

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ విజయవంతం చేద్దాం.

జిల్లా అధ్యక్షుడు భరత్, ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ సమావేశము నిర్వహించారు వనపర్తి పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు నవంబర్ 9 వ తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండం సార్ హాజరవుతున్నారు. ముఖ్యమైన డిమాండు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడము మరియు సమాన పనికి సమాన వేతనము అవుట్సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయడం ఉద్యోగ భద్రత కల్పించడం తదితర డిమాండ్లపై ఈ సభను నిర్వహిస్తున్నాము కనుక వనపర్తి జిల్లాలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను,బలాన్ని కనపర్చాలని చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ధర్మ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**అక్షర విజేత :నారాయణఖేడ్ నియోజకవర్గం :** శంకరంపేట్ మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామ ఆప్తులు రమేష్ బాబు దేశ్ పాండే(మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్ కల్హేర్ మండలానికి సేవలందించి ఈరోజు వారి పదవి విరమణ అభినందన సభ కార్యక్రమం సంగారెడి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో పాల్గొనీ వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు వినోద్ పాటిల్,రాంచందర్, శ్రీనివాస్ రెడ్డి,సత్యయ్యా, ఎంపిడిఓ లు మరియు తదితర ఉన్నతాధికారులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి పై మరణరోధన





ప్రమాదంలో 24 మంది ప్రయాణికుల మృతి

15 మందికి పైగా ప్రయాణికులకు తీవ్ర గాయాలు

టిప్పర్ డ్రైవర్ స్పీడు కంట్రోల్ చెయ్యలేకపోవటంతోనే ప్రమాదం

గ్రీన్ ట్రైబ్యునల్ కేసు వల్లే పనులు ఆలస్యం

బాధితకుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం

మృతుల కుటుంబాలకు 5లక్షలు, గాయపడినవారికి 2లక్షలు ఎక్స్ గ్రెషియా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం





**అక్షర విజేత,చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీ కొనడంతో. 17 మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో క్షతగాత్రులైన పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ మరో ఏడుగురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మృత్తుల సంఖ్య 24 కు చేరింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ గేట్ సమీపంలో ఘోరం జరిగింది. తాండూరు డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ బస్సు హైదరాబాద్ కు బయలుదేరింది. ఎక్స్ప్రెస్ బస్సే అయినప్పటికీ పల్లె వెలుగు పేరిట నడపడం, ప్రతి స్టాపులో ఆపుతు రావటంతో విద్యార్థులు ఉద్యోగులు అధిక సంఖ్యలో ఎక్కారు. కంకర్ లోడుతో వెళ్తున్న టిప్పర్ మీర్జాగూడ టర్నింగ్ పాయింట్ లో స్పీడును లారీ డ్రైవర్ కంట్రోల్ చేయలేకపోవడంతో అదుపుతప్పి బస్సును ఢీ కొట్టింది. ఆపై అక్కడ రోడ్డుపై గుంత ఉండటంతో అదుపుతప్పి టిప్పర్ అలాగే బస్సు మీద ఒరిగిపోయింది. మొదటి ట్రిప్ కావడంతో బస్సులో అధిక సంఖ్యలో సుమారు 60 మంది ప్రయాణికులు ఎక్కారు.ప్రమాదం దాటికి బస్సు ముందు సగ భాగం కవైపు పూర్తిగా ధ్వంసమయ్యింది. బస్సు, టిప్పర్ డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో ఇరుకున్నా వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలం వద్ద బస్సులో దృశ్యాలు హృదయవిధారకంగా మారింది. తమను కాపాడాలంటూ కంకరలో కురుకుపోయిన వాళ్ళు వేడుకోవడం అచయితనంగా కొందరు పడి ఉండటం కలవరపాటుకు గురిచేసింది. ఈ ప్రమాదంలో 19 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. మరో 32 మందికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వాళ్లలో పలువురు పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య 24 కు పెరిగింది. కంకర టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగినట్లు తెలుస్తుంది. అతివేగం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనకు వచ్చారు. మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి బస్సుపై బోల్తా పడిందని పోలీసులు ధ్రువీకరించారు. కంకర మొత్తం బస్సులో ఉన్న ప్రయాణికులపై పడిపోవడంతో ఈ తీవ్రత ఎక్కువైందని తెలుస్తుంది. ప్రమాద సమయంలో బస్సులో 72 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఆదివారం సెలవు కావడంతో సిటీ నుంచి వెళ్లిన వాళ్ళు తిరుగుపైనట్లు స్పష్టం అవుతుంది. ఈ ప్రమాదంలో విద్యార్థులు ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారు. మొత్తం 24 మంది మృతుల్లో 10 మంది మహిళలు, ఒక చిన్నారి 12మంది పురుషులు (ఇద్దరు డ్రైవర్లు సహా)ఉన్నారు. మృతుల్లో 6 నెలల పసికందు,ఆమె తల్లి కూడా ఉండటం హృదయం కలిచివేసింది. కేబిన్ లలో ఇరుక్కుపోయిన టిప్పర్, బస్సు డ్రైవర్ ల మృతదేహాలను బయటకు తీశారు. జెసిబి సహాయంతో కంకరను పూర్తిగా తొలగించి మరో 15 మంది ప్రయాణికులను కాపాడారు.ఈ ప్రమాదం వల్ల చేవెళ్ల-వికారాబాద్ బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో అధికారులు ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

**మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్ గ్రెషియా పొన్నం ప్రభాకర్**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో24 మంది ప్రయాణికులు మృతి చెందిన. ప్రమాద ఘటన తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున రాష్ట్రప్రభుత్వం ఎక్స్రేషియా ప్రకటించినట్లు వెల్లడించారు. క్షతగాత్రులకు 2లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, అయినా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఎంపీ తెలిపారు.

**సీఐ భూపాల్ శ్రీధర్ కు గాయం**

సహాయక చర్యలో పాల్గొన్న సీఐ భూపాల్ శ్రీధర్ కు గాయాలయ్యాయి. సహాయక చర్యలు చేపడుతున్న సీఐ భూపాల్ శ్రీధర్ కాలుపై జెసిబి టైర్ ఎక్కడంతో ఆయన కాలుకి తీవ్ర గాయమయ్యింది. దీంతో ఆయన చేవెళ్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

**ఎమ్మెల్యేపై కాలే యాదయ్యపై దాడికి యత్నం**

చేవెళ్ల మీర్జాగూడ బస్సు ప్రమాద ఘటన తెలిసి ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నిరసనసెగ తగిలింది. రోడ్డు విస్తరణ ఎందుకు చేపట్టలేకపోయారని స్థానికులు ఆయన్ని నిలదీశారని.ఘటన స్థలంలో ఉదయం స్థానికులు ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారిపై ఇప్పటి దాక రోడ్డు విస్తరణ చేపట్టకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళనకు దిగారు. ముందే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేసి ఉంటే ఈ ప్రమాదాలు జరగకపోతుండేనంటూ ఎమ్మెల్యే యాదయ్యపై దాడికి యత్నించబోయారు. ఈ బీజాపూర్ హైవే రహదారిపై

**గతంలో పెద్ద ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు.**

ఆలూరు గేటు వద్ద జరిగిన లారీ ప్రమాదంతో పాటు ఈ రహదారిపై రోజుకొక్క ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. ఈ ప్రమాదాలలో ఎంతోమంది కుటుంబాలలో విషాదం నింపిందని, వందలాదిమంది క్షతగాత్రులయ్యారని స్థానికులు ఆగ్రహంతో ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ కాలే యాదయ్యపై దాడికి యత్నించబోయారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎమ్మెల్యే యాదయ్య వచ్చిన కారులో అలాగే వెళ్ళిపోయారు.

**రోడ్డు విస్తరణ పనుల పూర్తి ఎప్పుడో.**

హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారి( ఎన్ హెచ్ 163) రహదారిపై నిత్యం ప్రమాదాలకు విలయంగా మారింది. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. గత 8 నెలల్రితం క్రితం ఆలూరు గేట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మరవకముందే, మరో ఘోర ప్రమాదం జరగడంతో స్థానిక ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీజాపూర్ నాలుగు లైన్ల జాతీయ రహదారి 2017 లో ప్రారంభం అయ్యింది. కాని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ కేసు వల్ల ఈ రహదారి పనులు ఆగిపోయింది. చేవెళ్ల లో తండ్రి కూతురు లారీప్రమాదం చనిపోగా, ఆలూరు గేట్ వద్ద నలుగురిపైకి దూసుకెళ్లిన లారీ ప్రమాదం ఇలా నిత్యం ఒక ప్రమాదం జరుతూనే ఉంది. ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చెయ్యాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. జాతీయ రహదారి 163 (హైదరాబాద్-చేవెళ్ల-బీజాపూర్) ను మరణ ఉచ్చు అని పిలవడం అతిశయోక్తి కాదు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా నాలుగు లేన్ల రహదారి పనులు మధ్యలో ఆగిపోయాయి, ఇప్పుడు రహదారి ప్రాణాంతకమైన గుంతలతో నిండిన ప్రమాదకరమైన ప్రాంతాల శ్రేణిగా మారింది. చాలా తరచుగా, లోతైన వంపుల వద్ద డ్రైవర్లను హెచ్చరించే సైన్ బోర్డులను ఏర్పాటు చేయడానికి అధికారులు చొరవ తీసుకోకపోవడంతో, రోడ్డు వెంబడి ఉన్న మళ్లింపులను కూడా గుర్తించడానికి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు రోడ్లను మరింత దెబ్బతీస్తుండటంతో, ఈ రోడ్డు గుండా ప్రయాణించడం ప్రయాణికులకు బాధాకరమైనది కొన్నిసార్లు ప్రాణాంతకమైన మార్గాలలో ఎన్.హెచ్-163 ఒక ముఖ్యమైన మార్గం. అందువల్ల రోజులో ఏ సమయంలోనైనా రోడ్డుపై భారీ ట్రాఫిక్ ఉంటుంది. దీనిని పరిగణనలోకి తీసుకుని, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఏ.ఐ) (ఎన్.హెచ్-163 కింద 99 కిలోమీటర్లను నాలుగు లైన్ల గా రహదారిగా మార్చే పనులను రూ. 1,905 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టింది. ఈ పనులకు 2017లో పునాది రాయి వేశారు. అయితే, గడువు చాలా కాలం క్రితం ముగిసిందని వర్గాలు చెబుతున్నప్పటికీ, అధికారులు ఇంకా పనులు పూర్తి చేయలేదు. ఇదిలా ఉండగా గత 2రోజుల క్రితం రహదారికి అడ్డంకిగా మారిన ఎన్జీటి కేసు సమిసిపోయింది. దాంతో ఇపుడైనా ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని స్థానిక ప్రజలు తెలిపారు.

# మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేయాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు. స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు. గంజాయి సాగు పై వ్యవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల శిక్షణ పొందిన పోలీస్ శునకాల ద్వారా మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలన్నారు. కల్లు లో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు



పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో రేవల్లి ఎమ్మార్వో కు వినతి పత్రం

ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌండ్ల ఎల్లస్వామి



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని బీసీ రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ ,జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రేవల్లి మండల తహసిల్దార్ లక్ష్మీదేవికి వినతి పత్రం అందజేయడం జరిగిందని. నాయకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థలు రిజర్వేషన్ బిల్లులు 9వ షెడ్యూల్ చేర్చు అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల అధ్యక్షులు బైండ్ల ఎల్ల స్వామి, రేవల్లి మండల కోశాధికారి గురుగల కుర్మయ్య, తలపునూరు గ్రామ ఉపాధ్యక్షులు వడ్డేమాన్ సుల్తాన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఇన్చార్జ్ వాడల కురుమన్న, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు..

ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి డిమాండ్.

వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆందోళన ఎస్ఎఫ్ఐ.



**అక్షర విజేత :** వనపర్తి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించారు ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్మెంట్, మరియు స్కాలర్షిప్స్ గత ఆరు ఏళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదని 2023 నుంచి 2026 వరకు 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులు. అలాగే గత ప్రభుత్వాహయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయని మొత్తం 10,500 కోట్లు బకాయిలు ఉన్నాయని వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు 300 కోట్లు, దీపావళి 900 కోట్లు, మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చి వాటిలో కేవలం 300 కోట్లు చెల్లించారని మిగతా బకాయిలు చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. విద్యార్థులను పై చదువులకు వెళ్ళనివ్వకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు.ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇంకో పక్క ప్రైవేట్ యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్లడం జరిగిందని ఇలాంటి దుర్మార్గమైన పాలన కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పి ఏ కి వినతి పత్రాన్ని అందించారు ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, ఆంజనేయులు, ఆర్.ఈశ్వర్, సాయి,ఈశ్వర్ నాయక్, శివ,రమేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఐసీఏఐ రీసర్చ్ హబ్



చార్టర్డ్ అకౌంటెంట్స్ అపెక్స్ బాడీ ఐసీఏఐ..హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) రీసర్చ్ హబ్‌ను ప్రారంభించింది. ఈ సీవోఈ డీన్, డైరెక్టర్‌గా నూపుర్ పవన్ బంగ్‌ను నియమించింది ఐసీఏఐ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్‌తోపాటు ఆర్థిక అక్షరాస్యత, పాలసీల రూపకల్పన, సులభతర వాణిజ్యంలో సీఏల పాత్రపై కులంకుశకంగా చర్చించడానికి ఈ హబ్‌ను ఏర్పాటు చేసినట్లు ఐసీఏఐ ప్రెసిడెంట్ రంజీత్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. ప్రస్తుతం ఐసీఏఐకి హైదరాబాద్‌తోపాటు జైపూర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఉండగా, వచ్చే ఏడాది జనవరిలో కోల్‌కతాలోనూ ప్రారంభించబోతున్నట్లు ఆయన ప్రకటించారు. అలాగే వచ్చే మూడేండ్లలో మరో ఎనిమిది సీవోఈలను దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు చెప్పారు.

**కుదేలైన ఎల్ఐసీ షేరు**

ముంబై, డిసెంబర్ 10: దేశీయ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి షాక్ తగిలింది. గత కొన్ని నెలలుగా ప్రీమియం వసూళ్లు పెరుగుతూ వచ్చిన సంస్థకు గత నెలలో ఎదురుదెబ్బ తగిలింది. ప్రీమియం వసూళ్లు 27 శాతం తగ్గింది. దీంతో కంపెనీ షేరు కుప్పకూలింది. రూ.982.95 వద్ద ప్రారంభమైన కంపెనీ షేరు ఇంట్రాడేలో రూ.951కి పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 3.95 శాతం లేదా రూ.38.95 తగ్గి రూ.947.40కి పడిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఎనిమిది నెలల్లో ప్రీమియం వసూళ్లు 16 శాతం వరకు పెరిగినప్పటికీ, నవంబర్‌లో మాత్రం భారీగా తగ్గాయి. వీటిలో రిటైల్ ప్రీమియం వసూళ్లు 19 శాతం తగ్గగా, వార్షిక ప్రీమియం వసూళ్లు 12 శాతం తగ్గాయి. ప్రభుత్వ బీమా దిగ్గజానికి ప్రైవేట్ సంస్థల నుంచి పోటీ తీవ్రతరం కావడంతో ప్రీమియం వసూళ్లు క్రమంగా తగ్గుతున్నాయి. స్టాక్ మార్కెట్లు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనయ్యాయి. సెన్సెక్స్ 1.59 పాయింట్లు పెరిగి 81,510 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి 24,610 వద్ద ముగిసింది.

## బ్యాంకుల రుణాల్లో మొండి బాకీలు
## 3.09 శాతం వెల్లడించిన కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి



ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్థూల మొండి బకాయిలు రూ.3.16 లక్షల కోట్లు అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు. గత సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకులు మంజూరు చేసిన రుణాల్లో మొండి బకాయిల వాటా 3.09 శాతం అని మంగళవారం రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు రాత పూర్వకంగా సమాధానమిస్తూ ఈ సంగతి తెలిపారు. 2024 సెప్టెంబర్ 30 నాటికి ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రూ.3,16,331 కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని పంకజ్ చౌదరి వెల్లడించారు. ప్రైవేట్ రంగ బ్యాంకుల మొండి బకాయిలు రూ.1,34,339 కోట్లు అని తెలిపారు. మొండి బకాయిల్లో ప్రభుత్వ రంగాల వాటా 3.09 శాతం కాగా, ప్రైవేట్ బ్యాంకుల్లో 1.86 శాతం అని వివరించారు.

## మరో నయా స్మార్ట్‌ఫోన్ రిలీజ్ చేసిన మోటో ఫీచర్స్ తెలిస్తే మతిపోతుందంతే..!




భారతదేశంలో ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ మార్కెట్ భారీగా పెరిగింది. ముఖ్యంగా బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్లకు అధిక డిమాండ్ ఏర్పడడంతో అన్ని కంపెనీలు తక్కువ ధరకే స్మార్ట్ ఫోన్లను రిలీజ్ చేస్తున్నాయి. అయితే ఇటీవల ప్రముఖ కంపెనీ మోటోరోలా బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్ జీ 35ను రిలీజ్ చేసింది. ఈ స్మార్ట్ ఫోన్ ఫీచర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మోటోరోలా భారతదేశంలో తన కొత్త మోటో జీ 35 స్మార్ట్‌ఫోన్‌ను ప్రారంభించింది. మోటోరోలా కంపెనీ ఎంట్రీ-లెవల్ ఆఫర్ కింద కేవలం రూ. 10,000 లోపు ఈ స్మార్ట్ ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొస్తుంది. 4కే వీడియో రికార్డింగ్, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్, 1000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, డ్యూయల్ స్పీకర్‌లు, అట్మాస్ సపోర్ట్ వంటి ఫీచర్లతో ఈ ఫోన్‌ను లాంచ్ చేశారు. మోటోరోలా జీ 35 ఫోన్‌ను కేవలం రూ. 9,999కే అందుబాటులో ఉంచారు. ఈ ఫోన్ ఒక వేరియంట్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌లతో పాటు మోటోరోలా అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ ఫోన్ డిసెంబర్ 16 నుండి కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. మోటోరోలా జీ 35 6.7 అంగుళాల 120 హెచ్‌జెడ్ ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేను 1000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో రిలీజ్ చేశారు. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 2తో వచ్చే ఈ స్మార్ట్ ఫోన్ 240 హెచ్‌జెడ్ టచ్ శాంప్లింగ్ రేట్‌ను కలిగి ఉంది. ఐపీ52 రేటింగ్‌తో స్ప్లాష్ నిరోధకతతో అందుబాటులో ఉంటుంది. తక్కువ ధరలోనే ఐపీ రేటింగ్‌ను అందించే అత్యంత సరసమైన ఫోన్‌లలో ఒకటిగా మోటో జీ 35 నిలిచింది. ఈ ఫోన్ 4 జీబీ ర్యామ్‌తో అందుబాటులో ఉంటే ఈ స్మార్ట్ ఫోన్ యునిసాక్ టీ 760 చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. మోటోరోలా జీ 35 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 8 ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా ఉన్నాయి. కెమెరా సెటప్ నైట్ మోడ్, పోర్ట్రెయిట్ మోడ్‌తో పాటు 4కే వీడియో రికార్డింగ్ సపోర్ట్‌తో వస్తుంది. సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఆపరేటింగ్ సిస్టమ్‌తో వస్తుంది. అలాగే ఆండ్రాయిడ్ 15 అప్‌డేట్ పొందే అవకాశం ఉంది. అలాగే మోటో జీ 35 ఫోన్ 3 సంవత్సరాల సెక్యూరిటీ అప్‌డేట్‌లను అందుకుంటుంది. అలాగే ఈ ఫోన్ 20 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌నిచ్చే 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో వస్తుంది.

## బాబోయ్ బంగారం ఒక్కసారే ఇంతలా పెరిగిందేంటి



పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే, పలు పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. పసిడి ధరలు నిన్నటితో పోల్చితే భారీగా పెరిగాయి.ఎ బంగారం ఇంకా దిగిరావడం లేదు. ధరల్లో మార్పులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. ట్రంప్ గెలుపుతో డౌన్‌ట్రెండ్‌లోకి వచ్చిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు మళ్లీ మెల్లగా పెరుగూ వెళ్తున్నాయ్. హైదరాబాద్ మార్కెట్ సహా అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధరలు భారీగానే పెరిగాయి. . ఒకానొక టైమ్‌లో పది గ్రాముల బంగారంపై ఐదారు వేల రూపాయల వరకు తగ్గింది. సుమారు రెండు వారాలపాటు తగ్గుతూ వచ్చిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు మళ్లీ జెట్ స్పీడ్‌తో పైకి దూసుకెళ్తోంది. ఇది అసలే, వెడ్డింగ్ సీజన్ కావడంతో.. బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలే కనిపిస్తున్నాయ్. తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం

# త్వరలో రేట్లు తగ్గుతాయ్‌లే



### ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సంకేతాలు
### ముగిసిన పదవీకాలం
### నా హయాంలో ఆర్థిక మంత్రిత్వ శాఖతో సమన్వయంతో ముందుకెళ్లానని వెల్లడి

రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లు తగ్గేందుకు వీలుందన్న సంకేతాలి చ్చారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్‌గా పదవీ విరమణ చేస్తున్న శక్తికాంత దాస్. సుదీర్ఘకాలం పాటు రెపోరేటు స్థిరంగానే ఉంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దాస్ పలుకులు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. ఇక తన హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య మంచి సంబంధాలే కొనసాగాయని ఆయన తెలిపారు. ఆర్బీఐ గవర్నర్‌గా మంగళవారంతో ఆయన పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గడిచిన ఆరేండ్లుగా కేంద్రం, ఆర్బీఐ నడుమ సఖ్యతతో కూడిన వాతావరణమే ఉన్నట్లు, సమన్వయంతో ముందుకెళ్లినట్లు చెప్పారు. ఈ క్రమంలోనే ఇందుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర ఉన్నతాధికారులు, ఆర్బీఐ సిబ్బంది, వ్యాపార-పారిశ్రామిక వర్గాలు, బ్యాంకర్లకు దాస్ కృతజ్ఞతలు తెలిపారు.

**క్లిష్ట పరిస్థితులు..**

ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి దాస్‌కు క్లిష్ట పరిస్థితులే ఎదురయ్యాయి. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. రిటైర్మెంట్ అనంతరం 2018 డిసెంబర్‌లో మూడేండ్లకుగాను ఆర్బీఐ 25వ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఉర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతోనే మోదీ సర్కారు దాస్‌ను తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే మరో మూడేండ్లు ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. ఈ సమయంలో కరోనా, జీడీపీ పతనం, ద్రవ్యోల్బణం విజృంభణ, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మిడిల్‌ఈస్ట్ ఉద్రిక్తతలు వంటి అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలోనే గత ఏడాది ఏప్రిల్ నుంచి వరుసగా 11 ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లో స్థిరంగానే ఉంచారు. ఆర్థిక వ్యవస్థను, బ్యాంకింగ్ రంగాలను డిజిటలైజ్ చేయడంలోనూ దాస్ కీలకపాత్ర పోషించారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) దిశగా కూడా అడుగులు పడ్డాయి.

**అత్యధిక డివిడెండ్లు...**

ఉర్జిత్ పటేల్ హయాంలో కేంద్రంతో ఆర్బీఐకి దెబ్బతిన్న సంబంధాలను దాస్ పునరుద్ధరించగా.. గొడవకు కారణమైన ఆర్బీఐ మిగులు నగదు నిల్వలను సైతం చాకచక్యంగా ఖజానాకు తరలించగలిగారు. అంతేగాక తన హయాంలో కేంద్రానికి అత్యధిక డివిడెండ్లనూ ముట్టజెప్పారు. గడిచిన ఆరేండ్లలో రూ.6,61,024 కోట్లను అందించారు మరి. గత ఆర్థిక సంవత్సరంలోనే రికార్డు స్థాయిలో రూ.2,11,000 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించారు. ఇక ఆర్బీఐకి కొత్తగా వస్తున్న గవర్నర్ సంజయ్ మల్హోత్రా అనుభవజ్ఞుడని, ఆయన సారథ్యంలో ఆర్బీఐ మరింత బలపడగలదన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా దాస్ వ్యక్తం చేశారు. ఇదిలావుంటే దేశ ఆర్థిక వ్యవస్థకు ఏది మంచిదనిపిస్తే దాన్నే చేస్తామని సంజయ్ మల్హోత్రా అన్నారు. బుధవారం ఆయన ఆర్బీఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు.

**దాస్ ఇంకా ఏమన్నారంటే?..**

వడ్డీరేట్లపై నిర్ణయం అంత సులువేమీ కాదు. వృద్ధిరేటు పతనానికి రెపోరేటు ఒక్కటే కారణం అనుకోవద్దు.

యెస్ బ్యాంక్ సంక్షోభం ఆర్బీఐకి మరింత పర్యవేక్షణ అవసరమని గుర్తుచేసింది. అందుకే గతంతో పోల్చితే పెరిగింది.

ఆర్బీఐ వంటి ఓ పెద్ద సంస్థలో ఎప్పుడూ చేయాల్సిన పని మిగిలే ఉంటుంది. పూర్తి చేయాల్సిన పరీక్షలు ఉంటూనే ఉంటాయి.

భారతీయ ఆర్థిక వ్యవస్థ బలమైనది, స్థితిస్థాపకత కలిగినది. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల్ని గట్టిగా ఎదుర్కోగలదు.

సైబర్ సెక్యూరిటీ ముందుకెళ్లాలంటే మరింత శ్రద్ధ అవసరం. ఫిన్‌టెక్ రంగంపై రిజర్వ్ బ్యాంక్ కఠినంగా ఉందన్న భావనలు సరికావు.

అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంస్థల్ని కాపాడటానికి సామాన్యుల కష్టార్జితాన్ని వాడకుండా, బాగున్న సంస్థలో బాగాలేని మరో సంస్థను విలీనం చేయకుండా చూడటం కత్తిమీద సామే.

# ప్రపంచంలో అత్యంత ఖరీదైన కార్లు ధర తెలిస్తే షాకవుతారు







ప్రపంచవ్యాప్తంగా కార్లను ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కార్లలో కూడా రకాల మోడళ్లు ఉంటాయి. చాలా మంది ఈ కార్ల కొనుగోలుపై దృష్టి సారిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచంలో చాలా బలమైన, శక్తివంతమైన కార్లు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కార్లు మీకు తెలుసా? ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, ఎత్తైన కార్ల గురించి తెలుసుకుందాం.. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారు. ఈ కారు ధర 205 కోట్ల రూపాయలు. ఇది ఖరీదైన కారు అయినప్పటికీ, ఇది చాలా పరిమిత మోడళ్లు మాత్రమే ఉంటాయి. ఈ నాలుగు సీట్ల కారు చాలా రాయల్‌గా కనిపిస్తుంది. ఈ కారు రూపాన్ని ఇష్టపడని వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఈ కారు 5 సెకన్లలో 100 %నిఎజూష్ట్ర% వేగాన్ని అందుకుంటుంది. ఈ కారులో అనేక ఫీచర్స్ ఉంటాయి. అందుకే ఈ కార్లు చాలా ఖరీదైనవి. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇంత ఖరీదైన కారు ఉన్నప్పటికీ, చాలా మంది దానిని కొనడానికి ఇష్టపడతారు.

ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారు. ఈ కారు ధర 205 కోట్ల రూపాయలు. ఇది ఖరీదైన కారు అయినప్పటికీ, ఇది చాలా పరిమిత మోడళ్లు మాత్రమే ఉంటాయి. ఈ నాలుగు సీట్ల కారు చాలా రాయల్‌గా కనిపిస్తుంది. ఈ కారు రూపాన్ని ఇష్టపడని వ్యక్తి ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఈ కారు 5 సెకన్లలో 100 %నిఎజూష్ట్ర% వేగాన్ని అందుకుంటుంది. ఈ కారులో అనేక ఫీచర్స్ ఉంటాయి. అందుకే ఈ కార్లు చాలా ఖరీదైనవి. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇంత ఖరీదైన కారు ఉన్నప్పటికీ, చాలా మంది దానిని కొనడానికి ఇష్టపడతారు.

1 / 5



ఇది ప్రపంచంలోనే రెండవ అత్యంత ఖరీదైన కారు కూడా. ఈ కారు 2019లో విడుదలైంది. ఈ కారు ధర 132 కోట్ల రూపాయలు. ఈ కారును బ్లాక్ కలర్ కార్ అని కూడా పిలుస్తారు. ఈ కారు గరిష్ట వేగం గంటకు 420 కి.మీ.

ఇది ప్రపంచంలోనే రెండవ అత్యంత ఖరీదైన కారు కూడా. ఈ కారు 2019లో విడుదలైంది. ఈ కారు ధర 132 కోట్ల రూపాయలు. ఈ కారును బ్లాక్ కలర్ కార్ అని కూడా పిలుస్తారు. ఈ కారు గరిష్ట వేగం గంటకు 420 కి.మీ.

2 / 5

ఇది ప్రపంచంలో మూడవ అత్యంత ఖరీదైన కారు. దీని ధర రూ.125 కోట్లు. ఈ కారు లుక్ చాలా హెవీగా ఉంది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 335 కి.మీ. ఈ కారు కేవలం 2.8 సెకన్లలో 100 కి.మీ. ఇది ప్రపంచంలో మూడవ అత్యంత ఖరీదైన కారు. దీని ధర రూ.125 కోట్లు. ఈ కారు లుక్ చాలా హెవీగా ఉంది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 335 కి.మీ. ఈ కారు కేవలం 2.8 సెకన్లలో 100 కి.మీ.

3 / 5





రోల్స్ రాయిస్ స్వెప్‌టైల్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా పరిగణిస్తారు. ఈ కారు చాలా విలాసవంతమైనది. ఈ కారు చాలా సినిమాల్లో ఉపయోగించారు. ఈ కారును తయారు చేసేందుకు కంపెనీకి ఐదేళ్లు పట్టింది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 250 కి.మీ.

రోల్స్ రాయిస్ స్వెప్‌టైల్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా పరిగణిస్తారు. ఈ కారు చాలా విలాసవంతమైనది. ఈ కారు చాలా సినిమాల్లో ఉపయోగించారు. ఈ కారును తయారు చేసేందుకు కంపెనీకి ఐదేళ్లు పట్టింది. ఈ కారు గరిష్ట వేగం గంటకు 250 కి.మీ.

4 / 5

బుగట్టి సెంటోడీసీ కారు కూడా తక్కువేమీ కాదు. ఈ లగ్జరీ కారు ధర 64 కోట్ల రూపాయలు. ఈ కారు వేగం గంటకు 420 కి.మీ. బుగట్టి సెంటోడీసీ కారు కూడా తక్కువేమీ కాదు. ఈ లగ్జరీ కారు ధర 64 కోట్ల రూపాయలు. ఈ కారు వేగం గంటకు 420 కి.మీ.

# ఎలక్ట్రిక్ మార్కెట్‌కు ప్రధాన అడ్డంకి
# ఇదే లేకుంటే టాప్ గేర్ లో విక్రయాలు



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ పుంజుకుంది. ఆ విభాగంలో విడుదలైన కార్లు, స్కూటర్లను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. మండుతున్న పెట్రోలు ధరల నుంచి ఉపశమనం పొందటానికి ఇవి ప్రత్యామ్నాయంగా మారాయి. అనేక కంపెనీలు ఎలక్ట్రిక్ విభాగంలో వాహనాలను విడుదల చేస్తున్నాయి. వీటి విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో స్థాయికి తగిన విధంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం జరగడం లేదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో అమ్మకాలు జరుగుతున్నా, మిగిలిన వాహనాలతో పోల్చితే తక్కువగానే ఉంటున్నాయి. దీనికి గల కారణాలను తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ ఇటీవల బాగా పెరిగింది. కానీ మొత్తం పాసింజర్ వాహనాల పరిమాణంతో పోల్చితే ఛ్లాలా తక్కువగానే ఉంది. ఇక్కడ ఎలక్ట్రిక్ కార్ల కంటే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలే ఎక్కువ. కార్లు కేవలం పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. వాహనాల విక్రయాలలో ఈవీలు 2023లో చైనాలో 30 శాతం, యూనైటెడ్ స్టేట్స్ లో 10 శాతం ఉన్నాయి. కానీ మన దేశంలో కేవలం ఆరు శాతం మాత్రమే కావడం గమనార్హం. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం.. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు దారులకు చార్జింగ్ అతి పెద్ద సమస్యగా మారింది. మన దేశంలో 2024 ఫిబ్రవరి నాటికి 12,146 పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. అంటే 125 ఈవీలకు కేవలం ఒక స్టేషన్ మాత్రమే అందుబాటులో ఉంది. అయితే చైనాలో పది ఈవీలకు, అమెరికాలో 20 ఈవీలకు ఒక స్టేషన్ ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. దీంతో మన దేశంలో చాలామంది తమ ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ కోసం హోమ్ చార్జింగ్ సొల్యూషన్లపైనే ఆధారపడుతున్నారు. సాధారణంగా పెట్రోలు నడిచే వాహనంలో ఇంధనం పోయించుకుని రాకపోకలు సాగించవచ్చు. కానీ ఎలక్ట్రిక్ వాహనాలు పనిచేయాలంటే వాటికి చార్జింగ్ అవసరం. వీటిని చార్జింగ్ చేయడానికి కొంత సమయం పడుతుంది. మన దేశంలో పబ్లిక్ చార్జర్లు తొందరగా లభించకపోవడం పెద్ద సమస్యగా మారింది. పరిమిత గ్రిడ్ కనెక్టివిటీ, నిర్వహణ ఆలస్యం కారణంగా కొన్ని తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. చార్జింగ్ విషయానికి వస్తే దేశంలో సగటు ఈవీ చార్జింగ్ సమయం 90 నుంచి 120 నిమిషాల వరకూ ఉంటుంది. అదే ప్రపంచంలోని పలు దేశాలలో ఇది 30 నుంచి 60 నిమిషాలు మాత్రమే ఉంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద వాహన మార్కెట్ గా మన దేశం పేరుపొందింది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మహీంద్రా, మారుతీ సుజుకీ, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటారు, హ్యుందాయ్, కియా తదితర కంపెనీలు వివిధ మోడళ్లను విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల విభాగంలో టాటా మోటార్స్ దే ఆధిపత్యం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా లాంగ్ రేంజ్ బ్యాటరీలను డెవలప్ చేయాలి. మరింత తక్కువ ధరకు ఉత్పత్తి కొనసాగించాలి. చార్జింగ్ నెట్ వర్క్ ను పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయకుండా విస్తరించాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com